



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 64 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 27 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-





## చట్టాలు చేయడం ముఖ్యం కాదు..



# వాటిని పాటించడం ముఖ్యం...

- ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మక పరిష్కారం చూపింది
- ఇదే ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం
- అమరావతిలో ఆసక్తికరంగా సాగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ
- మాక్ అసెంబ్లీలో విద్యార్థుల మధ్య నిర్మాణాత్మక చర్చ
- పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరణ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** చట్టాలు చేయడం ముఖ్యం కాదు.. వాటిని పాటించడం ముఖ్యం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మక పరిష్కారం చూపింది. ఇదే ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం అని విద్యార్థుల మాక్ అసెంబ్లీ అభిప్రాయపడింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో జరిగిన జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, అసెంబ్లీ సమావేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ తరహాలోనే విద్యార్థుల మాక్ అసెంబ్లీ జరిగింది. 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా ఎం.లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, డిప్యూటీ సీఎంగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్ గా స్వాతి వ్యవహరించారు. ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థి ప్రతినిధులు అన్నీ తామై ముందుండి నడిపించారు. బిల్లులు ఎలా పాస్ చేస్తారు, పాస్ చేసిన బిల్లు ఎలా ఆమోదం పొందుతుంది, ప్రతిపక్షం ఎలా వ్యవహరిస్తుంది, అధికార పక్షం ఎలా వ్యవహరిస్తుందో ఈ మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులు తెలియజెప్పారు. స్పీకర్ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు.. రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ముందుగా ప్రొటెం స్పీకర్, స్పీకర్ ఎన్నిక జరిగింది. సభలోకి ప్రొటెం స్పీకర్ రాగానే సభ్యులందరూ లేచి నిలబడ్డారు. జాతీయగీతంతో సభను ప్రారంభించారు. అనంతరం స్పీకర్ పదవికి ప్రొటెం స్పీకర్ నామినేషన్లను ఆహ్వానించారు. కోడూరు ఎమ్మెల్యే కే.లోకేశ్వర్ రెడ్డి కుమారి స్వాతిని స్పీకర్‌గా మిగతా 2లో

# కేంద్ర క్యాబినెట్ కీలక మీటింగ్..

### రూ. 19,919 కోట్ల ప్రాజెక్టులకు మోదీ ప్రభుత్వం అనుమతి



**విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర క్యాబినెట్ దేశ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూపు రేఖలను మార్చే దిశగా వరుసగా నాలుగు కీలక నిర్ణయాలను తీసుకుంది. మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు మోదీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రభుత్వం పుణే మెట్రోతో పాటు రేర్ ఎర్త్ మాగ్నెట్ ప్రాజెక్ట్, అలాగే మిగతా 2లో

# హక్కులతో పాటు విధులూ ఉంటాయి

### రాజ్ భవన్‌లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం జరిగిన 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా మాత్రమే కాకుండా, దేశ పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ మిగతా 2లో

# కాళీమాత విగ్రహాన్ని మేరీమాతగా మార్చిన పూజారి..

- ముంబై కాళీ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం
- మేరీమాత రూపంలోకి విగ్రహాన్ని మార్చిన ఆలయ పూజారి
- కలలో దేవతే చెప్పిందని పూజారి వింత వాదన
- పూజారిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు
- విగ్రహాన్ని పూర్వస్థితికి తీసుకువచ్చిన అధికారులు



**ముంబై, విశ్వం వాయిస్ న్యూస్ :** ముంబై శివారు చెంబూర్‌లోని ఒక కాళీమాత ఆలయంలో విగ్రహాన్ని మేరీమాత రూపంలోకి మార్చడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ఆలయ పూజారిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ మిగతా 2లో

# సర్వీస్ గన్ తాకట్టు పెట్టిన హైదరాబాద్ ఎస్సై..



- బెట్టింగ్ అప్పుల ఊబిలో చిక్కుకున్న అంబర్‌పేట్ ఎస్సై
- ఎస్సై భాను ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్ పోలీస్ శాఖలో ఓ ఎస్సై నిర్వాకం తీవ్ర కలకలం రేపుతోంది. బెట్టింగ్ వ్యసనంతో చేసిన అప్పులు తీర్చేందుకు ఏకంగా తన సర్వీస్ తుపాకీతో పాటు, కేసులో స్వాధీనం చేసుకున్న బంగారాన్ని తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై భాను ప్రకాశ్ బరితెగింపు పోలీస్ శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా మారింది. వివరాల్లోకి వెళ్తే, ఎస్సై భాను ప్రకాశ్ బెట్టింగ్‌లకు బానిసై భారీగా అప్పుల పాలైనట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు అడ్డదారులు తొక్కాడు. ఓ రికవరీ కేసులో భాగంగా స్వాధీనం మిగతా 2లో

### రాగల 24 గంటల్లో

# వాయుగుండం..!

### ఏపీలో ఈ జిల్లాలకు భారీ వర్షాలు

**విశ్వం వాయిస్ న్యూస్ :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంఇది మరింత బలపడే అవకాశం ఉంది అని విశాఖ వాతావరణ శాఖ అధికారి నాగ భూషణం తెలిపారు. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదిలి రాగల 24 గంటల్లో వాయుగుండం అవుతుంది అన్నారు. ఇది పుదుచ్చేరి తమిళనాడు వద్ద 29 వ తేదీన తీరం దాటే అవకాశం ఉంది అన్నారు. ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమకు దగ్గరగా తీరం దాటడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రాయలసీమ జిల్లాలకు భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

**రాయలసీమలో భారీ వర్షాలు..**

ఈ వాయుగుండం ప్రభావంతో ఏపీలో కొన్ని జిల్లాలకు నవంబరు 29 నుంచి డిసెంబర్ 2 వ తేదీ వరకు రాష్ట్రం పై ఉంటుంది అన్నారు. నవంబరు 29 నుంచి రాష్ట్రంలో దక్షిణ కోస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్ష సూచన ఉంది అని తెలిపారు. 29 న నెల్లూరు అన్నమయ్య చిత్తూరు తిరుపతి జిల్లాలకు ఆరంజ్ అలెర్ట్ మిగతా 2లో

### అరటి రైతుల పేరుతో జగన్ మళ్లీ మోసం...

# గత ఐదేళ్ల పాలన మరచిపోయారా?

### వైసీపీ హయాంలోనే రైతులు వీధులపైకి, మాజీ సీఎంకు మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ అనే పదం కూడా తెలియదు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కడప జిల్లాలో అరటి రైతుల పేరుతో మళ్లీ అబద్ధాల ప్రచారం ప్రారంభించిన జగన్ తీరు ప్రజలను మోసం చేసే మరో ప్రయత్నమే తప్ప వాస్తవాలతో ఎలాంటి సంబంధం లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఐదేళ్ల పాటు వ్యవసాయ రంగాన్ని అధ్వాన్న స్థితికి నెట్టిన జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కామెడీగా ఉందన్నారు. జగన్ పాలనలోనే రైతులు వీధులపైకి వచ్చారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటే ఏమిటో ఆయన ప్రభుత్వానికి తెలియదు. రైతులను ఆదుకోవాల్సిన ఆర్బీకేలను లంచాల గూళ్లుగా మార్చి అరటి, టమోటా, ఉల్లి వంటి పంటలను నేలమట్టం చేసిన ప్రభుత్వం జగన్‌దే అని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకుని, ఎంత క్షోభకు గురయ్యారన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. ఎగుమతుల పేరుతో జగన్ చెబుతున్న సంఖ్యలన్నీ వంద శాతం అబద్ధం. తన హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశామని చెప్పడం పూర్తిగా కల్పితం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకువచ్చామన్న మాటకే ఎలాంటి రికార్డు లేదు. ఇదంతా జగన్ ప్రచార బృందం తయారు చేసిన అబద్ధాల మేళా మాత్రమే అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2020–25 ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ పరిధికి సంబంధించి మొదటి దశలో 10 యూనిట్ల కోసం ప్రభుత్వం రూ.1250.29 కోట్ల పరిపాలనా ఆమోదం కూడా జారీ చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఈ యూనిట్లను 100% ప్రభుత్వ నిధులతో, ఎస్ఐడిబిఐ నుండి రుణం పొంది ఏర్పాటు చేసి, అనంతరం 15 సంవత్సరాల పాటు ప్రైవేట్ భాగస్వామ్యులకు ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం అప్పగించాలనే ప్రణాళిక ఉన్నట్లు వివరించారు. యూనిట్ల స్థాపనకు తగిన భూస్థలాలు కూడా గుర్తించబడ్డాయని తెలిపారు. ఎస్ఐడిబిఐ రూ.1000 కోట్లకు మౌలిక అనుమతి ఇచ్చినా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1) ప్రకారం రుణ పరిమితుల ధృవీకరణ, అలాగే ఆర్టికల్ 293(3) ప్రకారం కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందకపోవడంతో రుణం విడుదల కాలేదని పేర్కొన్నారు. 2023–24 మిగతా 2లో



# ప్రతి పల్లెకు సదుపాయం.. ప్రతి ఇంటికి సౌభాగ్యం...





- ★ రూ. 6787 కోట్ల అంచనా వ్యయంతో పల్లె పండగ 2.0
- ★ గ్రామాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనులకు శ్రీకారం
- ★ రూ. 5,838 కోట్ల అంచనాతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు, రూ.375 కోట్లతో 25 వేల మినీ గోకులాలు
- ★ రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు
- ★ ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతల బూతులు, బుద్ధులు మారడం లేదు
- ★ మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది
- ★ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రశ్నించే హక్కు ఉంటుంది
- ★ రాజోలు నియోజక వర్గం శివకోడు గ్రామంలో పల్లె పండగ 2.0 కార్యక్రమం ప్రారంభంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 'ప్రతి పల్లెకు సదుపాయం... ప్రతి కుటుంబానికి సౌభాగ్యం' లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. పల్లె పండగ కార్యక్రమంలో మిగతా 2లో

# చట్టాలు చేయడం ముఖ్యం కాదు.. వాటిని పాటించడం ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదించారు. ఎమ్మెల్యే బి.అనిల్ కుమార్ ఈ ప్రతిపాదనను బలపరిచారు. స్వాతి స్పీకర్ గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత స్పీకర్ ను గౌరవంగా చైర్ వద్దకు తీసుకెళ్లారు. సభ్యులందరూ బల్లలు చరిచి తమ ఆమోదాన్ని తెలిపారు. స్పీకర్ వచ్చినప్పుడు సభ్యులందరూ లేచినిలబడ్డారు. స్పీకర్ గా ఎన్నికైనందున సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అధికార, ప్రతిపక్షానికి స్పీకర్ సమాన త్రాసు లాంటి వారు. సభను సజావుగా నడపడంలో మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రతిపక్ష నేత కూడా స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ కుర్చీలో కూర్చొన్న తర్వాత మీకు పార్టీ ఉండదు, కేవలం న్యాయం మాత్రమే ఉంటుంది, ప్రభుత్వ మెజార్టీతో మా గొంతు నొక్కాలని చూస్తే.. మాకు రక్షణగా నిలబడాల్సింది మీరే, ప్రతిపక్షం గొంతుకను మీరు కాపాడతారని ఆశిస్తున్నా అంటూ ప్రతిపక్ష నేత పేర్కొన్నారు. స్పీకర్ స్పందిస్తూ.. ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు, కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి, ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను, ప్రభుత్వం నుంచి తగిన సమాధానాలు రాబడతాను, సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని తెలిపారు.

**క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వహణ**

స్పీకర్ ఎన్నిక అనంతరం క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వహించారు. ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయం, మానవ వనరులు, పంచాయతీ రాజ్, విద్యుత్, రవాణ, హెూం, క్రీడా, మహిళా శిశు సంక్షేమం, పట్టణాభివృద్ధి శాఖలకు సంబంధించి పది ప్రశ్నలు అడిగారు. ఆయా ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థి ప్రతినిధులు సమాధానం ఇచ్చారు. జీరో అవర్ లో తుఫాను సన్నాహాలు అంశంపై మాట్లాడేందుకు స్పీకర్ మూడు నిమిషాల సమయం ఇచ్చారు.

**సభా గౌరవాన్ని కాపాడాలి**

విద్యార్థుల్లో మొబైల్ వ్యవసంపై ఈ విద్యాసంవత్సరంలో ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి సమాధానం ఇచ్చారు. వందల్లో కేసులు నమోదయ్యాయని తెలిపారు. మొబైల్ వ్యవసం కేసుల్లో కౌన్సిలింగ్, లేదా ప్రత్యేక రీహాబిలిటేషన్ సెంటర్స్ ఏమీ ఏర్పాటుచేయడం లేదని, డి-అడిక్షన్ సెంటర్స్ ఏర్పాటుచేసే యోచన ప్రభుత్వ పరిశీలనలో ఉందని సమాధానం చెప్పారు. మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు స్పందిస్తూ.. కేసులపై కచ్చితమైన లెక్కలు లేవని, పైలట్ సెంటర్స్ భూమి మీదకు వచ్చేలోగా విద్యార్థుల భవిష్యత్ స్విచ్ ఆఫ్ అయిపోతుందని, కేసులపై ప్రభుత్వం దాటవేస్తోందని ధ్వజమెత్తారు. పైలట్ సెంటర్స్ ఎప్పుడు వస్తాయో తేదీ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. సభా గౌరవాన్ని కాపాడాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు.

**మీరు కేవలం అల్లరి మీద దృష్టిపెట్టారు**

సభ్యుడి లేవనెత్తిన అంశాలపై మంత్రి స్పందిస్తూ.. మా ప్రభుత్వం విద్యార్థులను నేరస్థులుగా చూడటం లేదు, బాధితులుగా చూస్తోంది. పిలల చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే అది మొబైల్ వ్యవసనమంటారు. దానిని సరిచేయవచ్చు. కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఈ సమయంలో మైక్ కట్ కావడంతో.. ప్రతిపక్ష సభ్యురాలు కుమారి నిహారిక స్పందిస్తూ.. అధ్యక్షా మా మైక్ లు కట్ చేశారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ యాక్షన్ ప్లాన్ ను డిమాండ్ చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వం ఏం చేసినా గుడ్డిగా వ్యతిరేకించే, మీ మైక్ వ్యసనానికి మాత్రం ప్రపంచంలో ఏ రీహాబిలిటేషన్ సెంటర్ మందు కనిపెట్టలేదు. పిల్లలకు కౌన్సిలింగ్ పనిచేస్తుంది, మీకు పనిచేయదు. మేం పైలట్ సెంటర్స్ పై దృష్టిపెట్టాం, మీరు కేవలం అల్లరి మీద దృష్టిపెట్టారని మండిపడ్డారు

**రంగంలోకి దిగిన మార్షల్స్**

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్ లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025 బిల్లులు ప్రవేశపెట్టారు. క్లాజ్ లపై ఓటింగ్ నిర్వహించారు. రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. పర్యావరణ రికార్డుల బరువు పిల్లల నెత్తిన మోపుతున్నారంటూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025 బిల్లుపై ప్రతిపక్షం అభ్యంతరం లేవనెత్తింది. వెల్ లోకి దూసుకువచ్చి నిరనస తెలిపారు. దీంతో మార్షల్స్ రంగంలోకి దిగి ఆందోళనకు దిగిన సభ్యులను బయటకు తరలించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటడం ఉద్దేశం పిల్లలకు బాధ్యత నేర్పడం అని మంత్రి సమాధానం ఇచ్చారు.

**పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరణ**

మాక్ అసెంబ్లీ అనంతరం పిల్లల కోసం రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులందరితో కలిసి సీఎం, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం శాసనసభ, శాసనమండలి హాల్ ను మంత్రి లోకేష్ స్వయంగా విద్యార్థులకు చూపించారు. వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఫోటోలు దిగారు.

# గత ఐదేళ్ల పాలన మరచిపోయారా?

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బోరోయింగ్ స్పేస్ వినియోగించబడటం వల్ల కేంద్ర అనుమతి లభించలేదని చెప్పారు. రూ.2,500 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామనేది కూడా పూర్తిగా అవాస్తవమే. ఒక్క యూనిట్ స్థానమైవ్వడమో, గ్రౌండుపై పనిచేయడమో జరగలేదు. పత్రాల్లో మాత్రమే ప్రాజెక్టులు, నేలపై ఒక్క అడుగు కూడా ముందుకు వేయని ప్రభుత్వం తమ పాలనను గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. కూటమి ప్రభుత్వంపై నిందలు మోపే ముందు, ఆయన తన ఐదు సంవత్సరాల పాలనలో రైతులు అనుభవించిన నష్టాలను ఒకసారి వెనక్కి చూసుకోవాలి. ఈ ఏడాది రాయలసీమలో కడప, నంద్యాల, అనంతపురం జిల్లాలలో మొత్తం 40,000 హెక్టార్లలో అరటి సాగు జరిగింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 20 శాతం ఎక్కువ. రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకొని సాగు విస్తరించారు. ధరలు తగ్గడానికి కారణాలు అధిక వర్షాల వల్ల నాణ్యత తగ్గడం, ఉత్తరాది రాష్ట్రాలలో సాగు విస్తరణ, రెండో కోత పంట ఎగుమతులకు అనువుగాకపోవడం వంటి సహజ మార్కెట్ పరిస్థితులు. కానీ జగన్ ఇవన్నింటిని దాటికి పూర్తిగా రాజకీయ దాడులు చేయడం రైతులను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించడమే. ప్రస్తుతం ఉత్తమ నాణ్యత గల అరటికాయకు కిలో రూ.7.50 నుండి రూ.8.00 వరకు ధర రావడం, నాణ్యతలేని పంట టన్నుకు రూ.3,000 నుండి రూ.8,000 మధ్య పడటం సహజమే. రెండో కోతలో ఉన్న 17,000 హెక్టార్లలో పంట నాణ్యత సమస్యల వల్ల ఎగుమతులకు అనుకూలంగా లేదు. అయినా కూడా ప్రభుత్వం రైతులకు మంచి ధర కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు జగన్ చెబుతున్న మా హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశాం వంటి గణాంకాలు పూర్తిగా అబద్ధం. ప్రస్తుతం గడచిన రెండు నెలల్లో రోజుకు 700%-%800 టన్నులే ఎగుమతి అవుతున్నాయి. కేంద్రం నుంచి అవార్డులు తీసుకొచ్చామన్న మాటలకు ఎటువంటి రికార్డులు లేవు. బహిరంగ మార్కెట్ లో అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉన్న పంటలకు ధర పెరిగితే మా వలనే పెరిగిందని మాట్లాడుతున్న అవగాహన లేని మాజీ సీఎం జగన్ అని ఎద్దేవా చేశారు. గతంలో 7700 కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేసాం అని ప్రగడ్భాలు పలుకుతున్న జగన్ ఆ నగదును ఏ ఏ పంటలకు, ఏ ఏ ప్రాంతాల్లో, ఎంత మంది రైతులకు ఇచ్చారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో 1000 కోట్ల రూపాయలను పంటల సేకరణ కోసం వెచ్చించిందని వాటి వివరాలు మా వద్ద ఉన్నాయి... దమ్ము ధైర్యం ఉంటే జగన్ హయాంలో ఖర్చు చేసిన 7700 కోట్ల గురించి బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. లేదా రైతుల పేరు చెప్పి ఆ నగదు ఎవరి ఖాతాల్లోకి మళ్లించారో అని అనుమానం వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధాన రాష్ట్రమని, తరచూ సంభవించే తుఫానులు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి విపత్తుల నేపథ్యంలో పంటల బీమా రైతులకు అత్యంత కీలక రక్షణగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఖరీఫ్ 2019 తర్వాత స్వంత బీమా సంస్థతో పంట బీమా అమలు చేయాలనుకున్న ప్రయత్నం విఫలమై, రబీ 2018-19 తర్వాత ఏ రబీ సీజన్‌కూ బీమా పరిహారం చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఉచిత పంట బీమా పేరుతో ఖరీఫ్ 2020, ఖరీఫ్ 2021లో మాత్రమే అమలు చేసి, తరువాత పిఎంఎఫ్‌బివై కింద రైతు ప్రీమియం, రాష్ట్ర సబ్సిడీ రెండింటినీ ప్రభుత్వం భరిస్తామని చెప్పినప్పటికీ ఖరీఫ్ 2022 తర్వాత ఈ హామీ నిలబెట్టకపోవడంతో ప్రీమియం సబ్సిడీలు ఆలస్యమయ్యి, రబీ 2022-23 నుంచి రైతులు పరిహారం సమయానికి పొందలేక నష్టపోయారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత పథకాల సమర్థవంతమైన అమలు, పర్యవేక్షణ కోసం వ్యవసాయ, ఆర్థిక, పౌర సరఫరాల మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి, సిఫార్సుల మేరకు ఖరీఫ్ 2024లో ఈ-పంట ఆధారంగా ఉచిత పంట బీమాను అమలు చేయడంతోపాటు రబీ 2024-25 నుంచి స్వచ్ఛంద నమోదు విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు 2, రబీకి 1.5, వాణిజ్య/ఉద్యాన పంటలకు 5% ప్రీమియం చెల్లిస్తే మిగతా ప్రీమియంను రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని, టెండర్ల ద్వారా ఎంపికైన బీమా సంస్థలు క్లెయిమ్ మొత్తాలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తాయని మంత్రి గారు తెలిపారు. రబీ 2024-25 నుంచి మామిడి పంటను కూడా మళ్లీ వాతావరణ ఆధారిత పథకంలో చేర్చి తోటమాలి రైతులకు రక్షణను కల్పించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు సహాయపడేందుకు బలమైన చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఉద్యాన శాఖ "ఫ్రూట్ కేర్" యాక్టివిటీ చేపడుతున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10,000/- చొప్పున రాయితీ ప్రోత్సాహకాలు అందిస్తోంది. నాణ్యమైన పంట పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తోంది. ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ స్వయంగా అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలలో పర్యటించి పంట పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ ప్రతినిధులు ఢిల్లీలో బయ్యర్ అండ్ సెల్లర్స్ మీట్ నిర్వహించి దేశంలోని ప్రధాన మార్కెట్లతో ప్రత్యక్ష చర్చలు జరిపారు. ఆజాద్పూర్ మండి, హర్యానా సోనిపట్ అగ్రిగేటర్లతో జరిగిన సమావేశాల్లో వచ్చే 10%-%15 రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కొనుగోలు ప్రారంభమవుతుందని కొనుగోలుదారులు హామీ ఇచ్చారు. జిల్లాల వారీగా రైతుల వివరాలు, దిగుబడి అంచనాలు, కొనుగోలుదారుల సమన్వయంపై అధికారులు పనిచేస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు, రైపెనింగ్ చాంబర్ల వినియోగాన్ని పెంచేందుకు మార్గనిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎగుమతులు సాధారణంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 15 నుండి ప్రారంభమవుతాయి. ఈ ఏడాది కూడా అదే సమయంలో మొదటి కోత పంట మార్కెట్‌లోకి రానుంది. 23,000 హెక్టార్లలో నాటిన మొదటి పంట అత్యుత్తమ నాణ్యత గలది కావడంతో, రైతులకు మంచి ధరలు రావడం ఖాయం. ఈ ప్రభుత్వ లక్ష్యం రైతు సుఖమే కానీ జగన్ లక్ష్యం మాత్రం రైతు కష్టాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం మాత్రమే అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# కేంద్ర క్యాబినెట్ కీలక మీటింగ్..

(మొదటిపేజీ తరువాయి)

రైల్వేకు చెందిన రెండు ప్రధాన ప్రాజెక్టులను ఆమోదించింది. వీటిలో ముంబై సమీపంలోని బదలాపూర్-కర్జత్ లైన్, గుజరాత్‌లో ద్వారకా లైన్ ఉన్నాయి. కనెక్టివిటీపై ప్రభుత్వం ఎంత శ్రద్ధ చూపుతోందో ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు లక్షలాది ప్రయాణికులకు ప్రత్యక్షంగా లాభపడటమే కాకుండా ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

**పుణే మెట్రో విస్తరణకు అతి పెద్ద బడ్జెట్**

క్యాబినెట్ అత్యధిక నిధులను పుణే మెట్రోకు కేటాయించింది. పుణే మెట్రో ఫేజ్-1 విస్తరణకు రూ.9,858 కోట్లు ఆమోదించారు. ఇందులో నగరంలో 32 కిలోమీటర్ల కొత్త మెట్రో ట్రాక్ వేయబడుతుంది. ఈ మార్గం ఖరాడీ నుంచి ఖడక్వస్లా వరకు, అలాగే నల్ స్టాప్ నుంచి మాణిక్బాగ్ వరకు సాగుతుంది. దీంతో పుణే మెట్రో నెట్‌వర్క్ 100 కిలోమీటర్ల మైలురాయిని దాటుతుంది. ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పుణేకారులకు ఇది గొప్ప ఉపశమనం.

**రేర్ ఎర్త్ మాగ్నెట్ స్కీమ్**

భవిష్యత్ టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ పథకాన్ని ఆమోదించింది. ఇందుకోసం రూ.7,280 కోట్లు కేటాయించారు. దేశంలోనే హైటెక్ మాగ్నెట్ల తయారీని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం. ఈ మాగ్నెట్లు ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో వినియోగిస్తారు. ఇప్పటి వరకు వీటి కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడి ఉంది. ఈ నిర్ణయం భారత్‌ను ఆత్మనిర్భర్ దిశగా తీసుకెళ్తుంది.

# హక్కులతో పాటు విధులూ ఉంటాయి

(మొదటిపేజీ తరువాయి)

తన ప్రసంగలో అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను పరిరక్షించడంలోనూ, సమ సమాజానికి నిర్మాణానికి, వ్యక్తిగత హక్కుల పరిరక్షించడంలోనూ రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు ప్రత్యేక పాత్రను ఇచ్చినప్పటికీ, హక్కులు మరియు విధులు నాణేనికి రెండు వైపులా ఉంటాయని, ప్రజలకు సంక్రమించిన హక్కులతో పాటు సంబంధిత విధులు కూడా ఉంటాయని గమనించాలని గవర్నర్ అన్నారు. ముందుగా, గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. తర్వాత రాజ్యాంగం ప్రియంబల్ ను సమావేశానికి హాజరయిన అతిథులతో గవర్నర్ చదివించారు. ప్రథమ మహిళ శ్రీమతి సమీరా నజీర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, వివిధ చట్టబద్ధ సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి. అనంత రాము మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కాళీమాత విగ్రహాన్ని మేరీమాతగా మార్చిన పూజారి..

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. భక్తుల ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. చెంబూర్‌లోని అనిక్ విలేజ్‌లో ఉన్న హిందూ శ్మశానవాటికలోని కాళీ ఆలయంలో శనివారం ఈ ఘటన జరిగింది. కాళీమాత నల్లటి విగ్రహానికి తెలుపు రంగు పూసి, బంగారు వస్త్రాలు, సిలువతో కూడిన కిరీటాన్ని అలంకరించారు. అమ్మవారి చేతిలో శిశువు ఏసును పోలిన బొమ్మను ఉంచారు. గర్భగుడి నేపథ్యాన్ని కూడా ఎర్రటి వస్త్రం, పెద్ద సిలువతో మార్చేశారు. ఇది చూసి భక్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీనిపై పూజారిని ప్రశ్నించగా, కలలో కాళీమాత కనిపించి తనను మేరీమాత రూపంలో అలంకరించమని చెప్పిందని సమాధానమిచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఎలాంటి పుకార్లు వ్యాపించకుండా, ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు పోలీసుల సమక్షంలోనే విగ్రహాన్ని తిరిగి పూర్వస్థితికి మార్చారు. పూజారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి లభించింది. మతపరమైన మనోభావాలను దెబ్బతీసినందుకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 299 కింద కేసు నమోదు చేశారు. ఈ చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? ఇతరుల ప్రమేయం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనను విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

# సర్వీస్ గన్ తాకట్టు పెట్టిన హైదరాబాద్ ఎస్సై..

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్న ఐదు తులాల బంగారాన్ని తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు విచారణలో తేలింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అంతేకాకుండా, భాను ప్రకాశ్ వద్ద ఉండాల్సిన సర్వీస్ గన్ కనిపించకపోవడంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. ఈ విషయంపై వారు నిలదీయగా, ఎస్సై నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో లోతుగా విచారించగా, బంగారంతో పాటే తుపాకీని కూడా ఓ బ్రోకర్ వద్ద తాకట్టు పెట్టి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి పనులకు పాల్పడటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఎస్సై భాను ప్రకాశ్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు తమ అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

# రాగల 24 గంటల్లో వాయుగుండం..!

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేశారు. కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు మరికొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నవంబరు 30న నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం వైఎస్ఆర్ కడపకు ఆరంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాలలో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు మరికొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# 'ప్రతి పల్లెకు సదుపాయం... ప్రతి కుటుంబానికి సౌభాగ్యం'

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఒక అభివృద్ధి చిహ్నంగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్లె పండగ తొలి దశకు సంబంధించి చేపట్టిన పనులు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పల్లెల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన అద్భుత కార్యక్రమం పల్లె పండగ. గ్రామీణాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఈ కార్యక్రమం గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది. ప్రజల సహకారంతో ప్రణాళికబద్ధంగా ముందడుగు వేసి గొప్ప విజయం సాధించాం.

**పల్లె పండగ 2.0 ద్వారా రెండింతల అభివృద్ధి**

పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నాం. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నాం. వీటన్నింటికి నాబార్డు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ బ్యాంకుల నుంచి రుణ సహకారం తీసుకోవడంతో పాటు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సాస్కీ వంటి పథకాల నుంచి నిధులు సేకరిస్తున్నాం.

**అప్పులు, సమస్యలు వారసత్వంగా వచ్చాయి**

గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నాం.

**గత ప్రభుత్వంలా దోచుకోవడం లేదు**

గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే కొన్ని పత్రికలు కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో ఏం చేసిందని మాట్లాడుతున్నాయి.. వాటికి మేము ఒకటే చెబుతున్నాం. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారు.

**వాళ్లు రావడం అసాధ్యం**

ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదు. వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకులా చూసుకుంటారు. కూటమి ప్రభుత్వాన్ని మీరు పెద్ద కొడుకులా కాపాడితే ... ఆ పెద్ద కొడుకే మీకు భవిష్యత్తు ఇస్తాడు.

**నవ భారతాన్ని నిర్మిద్దాం..**

"జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్దపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలి. వాళ్ల స్వయం శక్తి మీద నిలబడే పాలసీలు తీసుకురావాలి. ఆ దిశగానే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నిధులు లేకపోయినా, ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా వేల కిలోమీటర్ల రోడ్లు వేస్తున్నాం. పల్లెల రూపురేఖలు మారుస్తున్నాం. సగటు మనిషి కోరుకుంటున్న అభివృద్ధి దిశగా ఆలోచన చేస్తున్నాం. సంపద సృష్టించగలిగితే రాష్ట్రం నుంచి వలసలు వెళ్లే అవసరం ఉండదు. నేను కోరుకుంటున్నది స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నాను.

**కోనసీమకు కేరళ స్థాయి శక్తి ఉంది**

పర్యటకంలో కోనసీమ.. కేరళ స్థాయి శక్తి, సత్తా ఉన్న ప్రాంతం. ఇక్కడ బ్యాక్ వాటర్ తో కేరళ తరహా టూరిజాన్ని అభివృద్ధి చేయవచ్చు. మన దర్శక, నిర్మాతలు షూటింగులకు ఎక్కడో తమిళనాడు, కేరళకు వెళ్తుంటారు. కోనసీమ అందాలు అంతకు మించి ఉంటాయి. ఈ అందాన్ని మాటల్లో వర్ణించలేము. ఇక్కడి యువతలో ఎంతో తెగింపు ఉంటుంది. వీటన్నింటిని సరైన మార్గంలో పెడితే వేలాది మందికి ఉపాధి కల్పించవచ్చు. గత ప్రభుత్వం యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని డబ్బా కొట్టారు. ఒక పద్ధతి పాడు లేకుండా ఉద్యోగాలు కల్పించి వారి జీవితాలను నాశనం చేశారు. యువత శల్య పరీక్షలు చేస్తేనే రాజకీయ నాయకులు బాధ్యతగా ఉంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , నేను సాక్షాత్తూ శాసనసభలోనే చెప్పాము. మేము తప్పు చేసినా మాకు శిక్ష పడాల్సిదే అని మాట్లాడాం. కూటమి గెలుపునకు ఓట్లు వేసిన మీరందరికి ప్రశ్నించే హక్కు ఉంటుంది.

**బాధ్యతతోనే ప్రశ్నించే హక్కు వస్తుంది**

సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే. అవసరమైతే వాళ్లను వదులుకుంటాను తప్ప విలువలను వదులుకోను" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, సానా సతీష్ బాబు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, శాసనసభ సభ్యులు దేవ వరప్రసాద్, అయితాబత్తుల ఆనంద రావు, గిడ్డి సత్యనారాయణ, బండారు సత్యానందరావు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, రాజోలు ఎంపీపీ శ్రీదుర్గ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం, 27 నవంబర్ 2025





www.viswamvoice.com


# కోనసీమ రోడ్లు అభివృద్ధికి పెద్ద పీట

## అదనపు ప్యాకేజీగా వంద కోట్లు కేటాయింపు - పంచాయతీరాజ్ శాఖల, ఉపముఖ్యమంత్రి మంత్రి పవన్ కళ్యాణ్





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రోడ్ల అభి వృద్ధికి పల్లె పండుగ 2.0 నిధులు కాకుండా అదనపు ప్రత్యేక ప్యాకేజీగా రూ 100 కోట్లు కేటాయిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖల మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ తెలిపారు. బుధవా రం శివకోడు నందు రాష్ట్ర స్థాయిలో పల్లె పండుగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పైలాన్ ఆవిష్కరించారు అనంతరం పల్లె పండుగ 1.0 చేపట్టిన కార్యక్రమాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శ నను ఆయన తిలకించారు శివకోడు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ రూ 6,787 కోట్లతో నేడు 2.0 పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రారంభించామని దీనిలో 58 38 కోట్లు అంచనాతో 8571 కిలోమీటర్ల పొడవున కొత్త రోడ్లు పాత రోడ్ల పునర్నిర్మాణం మరమ్మత్తులు 375 కోట్లతో 25000 మినీ గో కులాలు, 16 కోట్లతో 157 కమ్యూనిటీ గోకులాలు, 406 కోట్లతో 15000 బస్ షెల్టర్లు రచ్చబండలు డ్రైనేజీ వంటి ఇతర పనులు, 20 కోట్లతో పది డి పి ఆర్ సి భవనాలు 128 కోట్లతో 400 గ్రామపంచాయతీ భవనాలు నిర్మిం చినట్లు తెలి పారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సంకల్పం సిద్ధించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయన్నారు ఈ సంకల్ప సాధనకు పారద ర్శకత జవాబు దారీతనం తో ప్రజలు గ్రామ పంచాయతీ సర్పంచులు ప్రజా ప్రతినిధులను భాగ స్వాములుగా చేసి అంకుటిత దీక్ష దక్షత గల విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కూనవరం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన శివాలయం నిర్మాణానికి తన సొంత నిధులు, దేవాదాయ ధర్మా దాయ శాఖ నిధులు సమకూర్చి సం వత్సరం లోపు పనులు పూర్తి చేసి శివుడు ఆశీ స్సులు పొందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. సంక్షేమ పథకాలు తో పాటుగా యువతరానికి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశా లపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నట్లు ఆ దిశగా ముఖ్య మంత్రివర్యులు ఎంతో తప నతో ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని తపిస్తున్నార న్నారు పేదరిక నిర్మూలనకు పి 4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు. యువత భవిష్యత్తు కొరకు ప్రధాని ముఖ్య మంత్రి వర్యుల కూటమి ప్రభుత్వం నిత్యం ఎంతో శ్రమిస్తోందన్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీగా 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు అదేవిధంగా వాడపల్లి వద్ద గోదావరి గట్టు రోడ్డు ఏడు కిలోమీటర్ల మేర అభివృద్ధికి ఆరు కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు కోనసీమ ప్రాంతానికి కేరళ తరహా హంగులు ఉన్నాయని ఈ ప్రాంతం పర్యాటకపరంగా ఎంతో అనువుగా ఉం టుందన్నారు. రైల్వే లైన్ కూడా వస్తుందన్నారు యువత నైపు ణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్వయంశక్తితో మంచి భవిష్యత్తును చేజెక్కించుకో వాలన్నారు కొబ్బరి చెట్టు ఇంటికి పెద్ద కొడుకులా ఆదాయాన్ని ఇస్తుందని కొబ్బరి చెట్లు చనిపోకుండా అధ్యయనం చేస్తూ కోనసీమ రైతుల జీవనోపాధిగా ఉంటూ ఆదాయం ఇచ్చే విధంగా చర్యలు గైకొనడం జరుగుతుం దని తెలిపారు. తొలుత శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ పరిధిలో తలలు వాల్చేసిన కొబ్బరి చెట్లు. పరిశీలించి కొబ్బరి రైతుల తో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా పర్యట నలో భాగంగా రాజోలు నియోజకవర్గం, కేశవదాసు పాలెం వద్ద శంకరగుప్తం డ్రెయిన్ పొంగి పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. కొబ్బరి తోటల్లోకి నీరు చొచ్చుకురావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శంకరగుప్తం డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉంది? ఆక్రమణలు ఏమైనా ఉన్నాయా? నీరు ఎంత కాలం పొలాల్లో ఉంటుంది? తదితర వివరాలపై ఆరా తీశారు. అనంతరం కొబ్బరి రైతులతో భేటీ అయ్యారు. రైతుల సమ స్యలు ఓపికగా విన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదని. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షిం చుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు .కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు 40 రోజుల్లో శాశ్వత పరి ష్కార మార్గాలు అన్వేషి స్తామన్నారు. సంక్రాంతి తర్వాత ఒక యాక్షన్ ప్లాన్ తో మీ ముందుకు వస్తామన్నారు. కోనసీమ పరిధిలో లక్ష ఎకరాల పరిధిలో సాగవుతున్న కొబ్బరి తోటలపై లక్ష కుటుంబాల ఆధారపడి ఉన్నాయన్నారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. కోన సీమ రైతాంగానికి గొంతుక నవుతా వారి సమస్యలు పరిష్కరించే గళాన్ని అవుతానన్నారు మా టలు చెప్పి వెళ్లేందుకు కాదు కోనసీమ కొబ్బరి రైతుకు అండగా ఉన్నామని చెప్పేందుకే స్థానికంగా వచ్చానన్నారు నీటిపారుదల శాఖ నిపుణులు రోశయ్య కోనసీమ కొబ్బరి రైతు సమ స్యలపై, ఇక్కడి డెల్టా గురించి రిపోర్ట్ ఇచ్చారని. దాన్ని అధ్యయనం చేసి అధికారు లు సమగ్ర నివేదిక సిద్ధం చేయా లన్నారు.రెండు వారాల్లో శంకర గుప్తం డ్రెయిన్ సమస్యపై అధికా రులు, రైతులతో మరోసారి స మావేశం నిర్వహిస్తామన్నారు. కోనసీమ కొబ్బరి రైతుల సమ స్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని మాటిచ్చారు. నా రాజకీయ ప్రస్థానం రాజోలు నుండే నాంది పలకడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు అందుకే రాజోలు నియోజకవర్గం పట్ల తనకు ఎం తో మక్కువని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ 1.0 జీరో ద్వారా జిల్లాలో 71 కోట్లతో అభి వృద్ధి పనులు జరిగాయ న్నారు. స్థానిక శాసనస భ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ నియోజవర్గ ప్రజలకు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం అని ఆ ఆశయాన్ని నిలబెట్టుకునేందుకు మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి వచ్చారన్నారు స్థానికంగా కాలువలు కొబ్బరి తోటలు కేరళ ను మైమరిపించి విధంగా పర్యా టకానికి అనువుగా ఉందన్నారు అయితే శంకర్ గుప్తం మేజర్ మురికి కాలువ డ్రైనేజీ పూడిక 8 కిలోమీ టర్ల మేర నిలిచిపోవడం తో విధ్వంసాన్ని సృష్టిస్తోంద న్నారు సుమారు లక్ష కొబ్బరి చెట్లు చనిపోయి మూడు వారాయని వాటిని ఉప ముఖ్యమంత్రి పరిశీలించారన్నారు డ్రైన్ చింతలమోరీ నుండి గోదావరి నదిలో కలిసే వరకు 23 కిలో మీటర్లు పొడవునా ఉందని మధ్యలో 8 కిలోమీటర్లు ఏ టువంటి పూడిక తీయ కుండా ఉన్నందున సముద్రపు ఆటుపోట్ల వల్ల ఉప్పునీరు అన్ని మేజర్ మైనర్ డ్రైన్ ల ద్వారా ద్వారా మొత్తం 60 గ్రామ పంచాయతీలు నీటి కలుషితమై త్రాగునీటికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు ఈ శంకర్ గుప్తం డ్రైన్ రాజోలు దుక్కదాయంగా మారిందన్నారు 14వేలు ఎకరాల ఆయకట్టు ఉండగా 6 వేలు మాత్రమే ఆయకట్టు సాగ వుతుందని తెలిపారు నియోజకవర్గంలో విద్యుత్ సబ్స్టేషన్ లేక నువ్వు వోల్టేజ్ సమస్యను ఎదుర్కొం టున్నట్లు తెలిపారు. ఇటీవల కూటమి ప్రభుత్వం 1650 కోట్లతో గోదావరి వాటర్ గ్రిడ్ పథకాన్ని మంజూరు చేసిందని పైప్లైన్ ద్వారా సురక్షిత త్రాగు నీరు జల జీవన్ మిషన్ పథకం కింద సరఫరా అయ్యే అవకాశా లు ఉన్నాయన్నారు నియో జకవర్గ పరిధిలో మల్టీస్పెషల్టీ ఆసుపత్రి నిర్మించాలని కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఎం ఎస్ ఎం ఈ కింద పార్కులు మం జూరు చేయాలని కోరారు. నరేగా అనుసంధానంతో జంగిల్ క్లియరెన్స్ గుర్రపు డెక్క కొబ్బరి చెట్లు రింగులు చేసుకోవడం అంటే అభివృద్ధి పనులు చేర్చా లని ఒక ముఖ్యమంత్రిని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీ జి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే లు ఏ ఆనంద రావు, గిడ్డి సత్యనా రాయణ, గ్రామీణా భివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డిఓ కే మాధవి పంచాయతీరాజ్ ఉన్నతాధికా రులు జిల్లాస్థాయి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

### ఓడలరేవు గ్రామంలో ఘనంగా

## రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

### గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన సెక్రెటరీ సాయి



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 26న 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి సర్పంచ్ తో సహా, గ్రామస్తులు పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచంలో అతి గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దేశం ,రాష్ట్రాలు,జిల్లాలు మండలాలు, గ్రామాలులో ప్రజలు ఈ ప్రజాస్వామ్యంలో సుభిక్షంగా ఉన్నామని తెలిపారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి సెక్రటరీ సాయి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు విష్ణుమూర్తి, పినపోతు రామక్రిష్ణ, కొల్లు బాబ్జీ, నాతి లేనిన్ బాబు, మధుర చాణక్య, మోకా సుదర్శన్, కోలా సహదేవుడు, మల్లాడి అర్జునరావు, నల్లి వెంకట రమణ, కలిగితి యేసు, పెచేట్టి రామక్రిష్ణ, దడాల శేఖర్, అంకాని శంకర్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాజీ ఎంపీ అనురాధ



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అల్లవరం మండలం మొగళ్లమూరు గ్రామంలో అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి ఒక దిశ దశ లాంటి రాజ్యాంగం అనే దిక్సూచిని అందించిన ఆ మహనీయుడు మార్గంలో నడిచి, రాజ్యాంగ విలువల సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనా రాయణ పాల్గొని అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన మన దేశానికి స్వంత రాజ్యాంగం అవసరమని పునరుద్ఘాటించిన దూరదృష్టిని ప్రస్తావించారు. రౌండ్ టేబుల్ సమావేశాల్లోనే భారతదేశం స్వయం పరిపాలనకు సిద్ధమని అంబేద్కర్ స్పష్టంగా ప్రకటించిన విషయం గుర్తుచేశారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సమర్పణ, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన చారిత్రక ఘట్టాలను సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో అంచనాల కమిటీ సమావేశం

### హాజరైన అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ....



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నం కలెక్టరేట్‌లో బుధవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పలు అంశాలపై అధికారులతో చర్చించారు. తొలుత విశాఖపట్నం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేగుళ్ళకు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో అంచనాల కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బసవేశ్వర స్వామి షష్ఠి సంబరాల్లో పాల్గొన్న చైర్ పర్సన్ రాణి



**నేలటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నీలాంబిక సమేత శ్రీ బసవేశ్వర స్వామి వారిని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం దర్శించుకున్నారు. సుబ్రహ్మణ్య షష్ఠి సంబర మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిటీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రుద్రాక్షుల సూర్య నాగ లింగం, నేలటూరు వైస్ ప్రెసిడెంట్ శేనక్కాయల దొరబాబు, ఎంపీటీసీ రుద్రాక్షుల వీర గౌరీకుమారి, చిన్న వీర్రాజు,వాసా సూరిబాబు,వెన్న బసయ్య,అందే సత్తిబాబు, మాజీ సర్పంచ్ రుద్రాక్షుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండపేట వైసిపి నాయకులు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు చీర్ల జగ్గిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండపేట మందపల్లి రవి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు రావులపాలెం మండలం గోపాలపురం జగ్గిరెడ్డి స్వగృహానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానం చాటారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు దార్ల అబ్రహం, మడికి ఆనందం రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యంలో బలమైన ఆయుధం

## భారత రాజ్యాంగం : ఎంపీపీ ఇళ్ల శేషారావు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల చేత, ప్రజల కొరకు రూపొందిన పత్రంగా ప్రాముఖ్యతను సంతరించుకుని,1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిన సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించబడు తుందని అల్లవరం మండల పరిషత్ అధ్యక్షులు ఇళ్ళ శేషారావు పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఎంపీపీ ఇళ్ళ శేషారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలచేత, ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఖచ్చితమైన మార్గనిర్దేశకంగా, బలమైన ఆయుధంగా ఉన్న భారత రాజ్యాంగం అమలు చేయబడిన రోజు నవంబర్ 26 అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి

## ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 57,396 /-లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,68,544 /-లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 2,050 /-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుమ 45,950 /- లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 51,000 /- లు తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 500 /- లడ్డు మహా ప్రసాదం టిక్కెట్లు ద్వారా వచ్చిన రుసుము 3,500 /- లు కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 8,120 /- లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము. 89,565 /- పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 24,690 /-ఆన్లైన్ ద్వారా ఆదాయం, 45,400 /-లు మొత్తం రుసుము రూ: 5,16,773 /- లు వచ్చిందని డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలియజేశారు.

## అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష

### ఐదువేల రూపాయలు జరిమాన

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం చిరుతపుడి గ్రామానికి చెందిన 25 సంవత్సరాల మానసిక వికలాంగురాలు పై 26.5.24న అదే గ్రామానికి చెందిన కట్ట బ్రహ్మేశ్వర రావు అత్యాచారానికి పాల్పడినట్లు అంబాజీపేట పోలీస్టేషన్లో బాధితురాలు బంధువులు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ కే చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. బుధవారం కాకినాడ పోక్సో కోర్టులో నిందితునికి పది సంవత్సరాలు జైలు శిక్ష 5000 జరిమానాను జడ్జి వై వెన్నయ్య నాయుడు విధించారు. పీపీగా రాధాకృష్ణరాజు కోర్టులో వాదనలు వినిపించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి రాహుల్ మీనా మాట్లాడుతూ మహిళలపై చిన్నారులపై వేధింపులు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిని, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి ప్రశాంత్ కుమార్ ను , సీఐ రుద్రరాజు భీమరాజును ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## ఎక్సైజ్ లైసెన్సు నియమాలపై చర్చ....

### సబ్ ఆర్డినేటర్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ తోట...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కమిటీ ఆన్ సబార్డినేట్ లెజిస్లేషన్ సమావేశం బుధవారం ఉదయం శాసనసభ భవనం, కమిటీ హాల్‌లో జరిగింది. కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. సభ్యులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ దుకాణాల లైసెన్సు విధానాలపై చర్చించారు. 2024 ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ ప్రీమియం దుకాణాల లైసెన్సు నియమాలు పై చర్చ జరిగింది., 2024 ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ (బార్ లైసెన్సు) నియమాలు, 2025పై విస్తృత చర్చ జరిగింది.కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ నియమాలు రాష్ట్రంలో ఆల్కహాల్ వ్యాపారాన్ని నియంత్రించడంలో కీలకమైనవన్నారు. ప్రైవేటు రిటైలర్లకు అవకాశాలు కల్పించిన 2024-26 ఎక్సైజ్ పాలసీలో 3,736 ఔట్‌లెట్లు అనుమతించడం వంటి అంశాలు ప్రజల అభివృద్ధికి దోహదాపడాలన్నారు. బార్ నియమాల్లో 2025-28 పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు అనుమతి, లాటరీ ఆధారంగా కేటాయింపు వంటి నిబంధనలు సామాజిక బాధ్యతను పెంచుతాయన్నారు. సమయ పాలన టైమింగ్స్ సవరణ చేసి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. సభ్యులు నియమాల్లో సామాజిక ఆరోగ్యం, ఆదాయాలు, అమలు విధానాలపై సలహాలు అందించారు. ప్రీమియం దుకాణాల నియమాల్లో డిసెంబర్ 2024లో జారీ చేసిన మార్పులు ఆల్కహాల్ రవాణా, ఆర్థిక భారాన్ని తగ్గించడంపై దృష్టి సారించాయని పేర్కొన్నారు.

## సుబ్బరాయుడు షష్టి వేడుకలకు సీఐ దొరరాజు ఆధ్వర్యంలో బందోబస్తు



**ఏడిద, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ సర్కిల్ పరిధిలో బుధవారం తెల్లవారుజామునుండి షష్టి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న నేపథ్యంలో రూరల్ సిఐ పి.దొర రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ప్రజల భద్రత కోసం అన్ని ప్రదేశాల్లో తగిన బందోబస్తు చర్యలు తీసుకున్నారు.సర్కిల్ పరిధిలోని అన్ని ఉత్సవ స్థలాల్లో ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. రాయవరం ఎస్ఐ సురేష్ బాబు, అంగరా ఎస్ఐ హరిష్ కుమార్, మండపేట రూరల్ ఎస్ ఐ కిశోర్ లు పటిష్ట బందోబస్తూ నిర్వహించారు. మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఏడిద, కేశవరంద్వారపూడిలో షష్టి వేడుకల బందోబస్తు నిర్వహించారు.అంగర, నేలటూరు, పసలపూడి, మాచవరంలో బందోబస్తు నిర్వహించారు. ఏడిద సంగమేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ, సీఐ దొర రాజు దగ్గరవుండి బందోబస్తూ నిర్వహించారు. అన్ని ప్రదేశాల్లో పరిస్థితి శాంతియుతంగా పూర్తిగా పోలీస్ నియంత్రణలో ఉండేలా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తు నిర్వహించారు.

# చేనేతోద్యమ సూరీడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి ఘన నివాళి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : చేనేత పితామహుడు, చేనేత ఉద్యమ నాయకులు ప్రగాఢ కోటయ్యను చేనేత సంఘీయులు ఆదర్శంగా తీసుకోవాలని వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు కేకే సంజీవరావు అన్నారు. బుధవారం రాజమండ్రి వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో స్థానిక తుమ్మలోవ శ్రీ భావనాఋషి గుడి ఆవరణలో ఉన్న పద్మశాలీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ప్రగడ కోటయ్య 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ చిందం రాధాకిషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హాజరైన సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి కేకే సంజీవరావు మాట్లాడుతూ చేనేత కులంలో పుట్టిన ప్రగడ కోటయ్య మూడు సార్లు ఎమ్మెల్యే గానూ, ఒక సారి ఎమ్మెల్సీ గాను, ఒకసారి ఎమ్పీ గా చేనేత సంఘీయులకు విశేష సేవలందించిన మహానుభావులని అన్నారు. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు సప్పా దుర్గా ప్రసాద్, తంగెళ్ళ బాబి, బళ్ళా శ్రీనివాసరావు, మత్సేటి శివ ప్రసాద్, తీడ ఆదిబాబు, నీలం వీర వెంకట సత్యనారాయణ, బత్తుల నరసింహమూర్తి, బొజ్జా సన్యాసిరావు, గిడుతూరి సురేష్, కురునెళ్ళ మోహన మురళీకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల్లోనే అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం

**రాజ్యాంగంతో భారత దేశాన్ని సర్వ స్వతంత్ర దేశంగా పిలుచుకుంటాం..**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : బుధవారం ఉదయం స్థానిక రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద సమీపంలో రాజమహేంద్రి మహిళా కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపల్ ఎంకెఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. సత్య సౌందర్య మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం లభించినప్పుడు ఏ రాజ్యాంగం లేకుండా ఉందని బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం పొందిన తరువాత పాలకులు నిష్ణాతులైన నిపుణులతో రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసి రాజ్యాంగం రాసే బాధ్యతను వారికి అప్ప చెప్పారని వారు వివిధ దేశాలు తిరిగి వివిధ రాజ్యాంగ పద్ధతులను చూసి మన భారతదేశానికి ఏ విధంగా రాజ్యం ఉండాలో ఆలోచన చేసి భారత దేశానికి సంపూర్ణ రాజ్యాంగాన్ని రచించారని ఆ రాజ్యాంగాన్ని నేటి దినాన్ని నవంబర్ 26, 1949 ఆమోదించు కున్నామని ఆరోజున భారత రాజ్యాంగ రోజుగా మలుచుకొని దానిని మనం రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ రాజ్యాంగం అమలులోకి జనవరి 26, 1950 అమలులోకి వచ్చిందని అన్నారు. రాజ్యాంగం ఉన్నది కాబట్టే మన భారతదేశ పౌరులు అందరు కూడా దానికి కట్టుబడి దానిని అమలు పరచుకొని భారతదేశాన్ని సర్వ స్వతంత్ర దేశంగా నడుపుకోగలుగుతున్నామని అన్నారు. ఎం కె ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారతదేశ నికే ఉందని దాని విలువలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని మనదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అనే ఆశయంతో మన రాజ్యాంగాన్ని రచించారని, భారత రాజ్యాంగం భారత పౌరులకు విశిష్ట అధికారాలను కట్టబెట్టిందని పౌరులకు హక్కులు తో పాటు విధులు కూడా ఉంటాయని చెప్పిన గొప్ప రాజ్యాంగం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, కళాశాల విద్యార్థులతో భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుజాత, శిరీష, ఉమామహేశ్వరి, కుమారి, ప్రేమ జ్యోతి, కరుణ, విజయ కరుణ, మీనాక్షి, యశోద, సిరిమల్లి, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ పీ.వో. దంటు వీర వెంకట్రావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ మౌనిక, చల్లయమ్మ, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొంతమూరు షణ్ముఖ పీఠం సుబ్రమణ్యం షష్టిలో ఆదిత్య వాలంటీర్ల సేవలు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు నేడు వీరభద్రపురంలోని శ్రీవల్లీ సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులను, వృద్ధులను వరుసగా పంపించడం లోనూ, చంటి బిడ్డలకు సాయం చేయడంలోనూ సహాయ సహకారాలు అందించారు. అంతేగాక కొంతమూరులోని షణ్ముఖ పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో తమ సహకారం అందించి, భోజనాది వడ్డన కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించారు. ఒకే రోజు ఇక్కడ అక్కడ కార్యక్రమాలు చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి, పోలు కొండ సాయి, ఆకుల శిరీష, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విమలలను రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్, ఎస్ కె ఎన్ రెహమాన్, డి రామకృష్ణ , ఎం చంద్రశేఖర్లు విద్యార్థులను అభినందించారు.

# 30న విజయవాడలో కాపునాడు స్వర్ణోత్సవ సభ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో ఈనెల 30వ తేదీ ఆదివారం జరిగే కాపునాడు స్వర్ణోత్సవ సభకు (గోల్డెన్ జూబ్లీ మీటింగ్) బయలుదేరే నిమిత్తం, దేవిచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో కార్యవర్గం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘు నరేష్ మాట్లాడుతూ విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరుగు కాపునాడు స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. జాతీయ అధ్యక్షులు గాళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు కాపు సామాజిక వర్గీయులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు, ప్రధాన కార్యదర్శి దేశినీడి రాంబాబు, నగర అధ్యక్షులు రుద్ర ప్రసాద్, రూరల్ అధ్యక్షులు పిల్లా దుర్గా ప్రసాద్, కార్యదర్శులు ర్యాలీ రామకృష్ణ, పసలపూడి లక్ష్మీనారాయణ, కార్మిక విభాగం అధ్యక్షులు సియాద్రి నాగభూషణం, యువజన విభాగం కార్యదర్శి సోడసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వశక్తుల చేతుల్లో రాజ్యాంగ హక్కులు కోల్పోయే పరిస్థితి

**కాంగ్రెస్ ఇంచార్జులు అంబా ప్రసాద్, ఆబీదా**

**తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : దేశం ప్రస్తుతం మతతత్వశక్తుల చేతుల్లో పడి ప్రజాస్వామ్య , రాజ్యాంగ హక్కులు కోల్పోయే పరిస్థితి నెలకొందని, వీటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత దేశ పౌరులకు ఉందని ఏఐసీసీ పరిశీలీలకురాలు అంబా ప్రసాదు పిలుపునిచ్చారు. బుధవారం బుధవారం రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. తొలుత రాజమహేంద్రి విద్యాసంస్థల విద్యార్థినిలు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబా ప్రసాదు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రచించిన భారతదేశ రాజ్యాంగాన్ని 1949లో నవంబర్ 26వ తేదీన పార్లమెంట్లో ఆమోదించిన రోజుని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన ప్రజాస్వామ్య , వ్యక్తిగత , స్వేచ్ఛ, స్వతంత్ర హక్కుల వలన దేశంలో ఈరోజుకి సామాన్య వర్గాలు హక్కులతో జీవించగలుగుతున్నాయని దానికి కారణం రాజ్యాంగమేనన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టి కె విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో కాంగ్రెస్ పార్టీ యే ముందుంటుందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు బలపరచాల్సిన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ, దేశంలో మతతత్వ పోకడలు పెచ్చు మీరుతున్నాయని సామాన్య ప్రజల వ్యక్తి స్వేచ్ఛ హక్కులు హరించకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశాన్ని, దేశ ప్రజలను ఐక్యతగా నిలుపుతుందని అన్నారు. అనంతరం జంగం సుబ్బారావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర పరిశీలకురాలు ఆబీదా, ఎన్ ఎస్ యు ఐ లీడర్ అర్షద్, నాయకులు జెటి రామారావు, కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కాశీ నవీన్ కుమార్, మర్రి బాబ్జి, జంగం సుబ్బారావు, పట్నాల శ్రీనివాస్, బెజవాడ రంగారావు, కిషోర్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం సొసైటీలో

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ అందించిన చైర్మన్ దాసం శేషారావు**



ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు చైర్మన్ దాసం శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సొసైటీ చైర్మన్ దాసం శేషారావు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో రాజ్యాంగం యొక్క సహకారం, విశిష్టతను గురించి వివరించారు. ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి సొసైటీ ఏ విధంగా కృషి చేస్తుందో, ఎటువంటి సహకారం అందిస్తుందో తెలియజేశారు. గత 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను తమ పంట రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు సొసైటీ ద్వారా 3 శాతం వడ్డీ రాయితీని అందించడం జరిగిందన్నారు. రైతులందరూ కూడా తమ రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే, భవిష్యత్తులో కూడా ఇటువంటి రాయితీలు పొందడానికి అర్హులు అవుతారని తెలియజేశారు. రైతులందరూ సొసైటీ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గం, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా సంవిధాన్ దివాస్ కార్యక్రమం

కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సంవిధాన్ దివాస్ కార్యక్రమం బుధవారం సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ, కలెక్టరేట్ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ మానీషా సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, డిప్యూటీ కలెక్టర్ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ తదితరులతో కలిసి భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మానీషా అందరితో కలిసి రాజ్యాంగ పీఠికను ముక్తకంఠంతో చదివి, పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ఆమోదం పొందిందన్నారు. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చిందని, తద్వారా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందని ఆమె తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును సంవిధాన్ దివాస్ గా "హమారా సంవిధానం- హమారా స్వాభిమాన్" అనే ఇతివృత్తంతో జరుపు కుంటున్నామన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన పవిత్ర రాజ్యాంగం స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో పెంపొందించుకొని రాజ్యాంగ ఆశయాలకు, విలువలను కాపాడేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఈవో, సోషల్ వెల్ఫేర్ జేడీ, డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ ఏవో చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిలంకలో 76వ రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

**అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలతో ఘన నివాళి**



కడియం, విశ్వం వాయిస్ న్యూస్ : కడియం మండలం పొట్టిలంకలో 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం, జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకట రత్నరాజు అంబేద్కర్ విగ్రహానికి నివాళ్ళర్పించారు. నక్కా వెంకట రత్నరాజు మాట్లాడుతూ ఎంతమంది త్యాగధనుల పోరాటంతో మనదేశంలో 1947ఆగష్టు 15న స్వతంత్ర్యం భారత గా అవతరించింది. స్వతంత్ర్యం దేశానికి రాజ్యాంగం ఉండాలి. రాజ్యాంగం దేశానికి, దేశ ప్రజలకు ఒక కర దీపిక వంటిది. అందుకే రాజ్యాంగానికి అంతటి ప్రాధాన్యత ఉంది. భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభను ఏర్పాటు చేసారు. పరోక్ష ఎన్నికల ద్వారా మొత్తం 389 సభ్యులను ఎనుకున్నారు. రాజ్యాంగం రాయడానికి 6 సభ్యులను ఎనుకున్నారు. అందులో 6 సభ్యులలో ఇద్దరు ఆనారోగ్యంతో, 3 విదేశాలకు వెళ్ళిపోయారు. అలాగా రాజ్యాంగం రాయడానికి దూరమయ్యారు. ఈ రాజ్యాంగం భారం అంత డా.బి.ఆర్ అంబేద్కర్ మీద పడింది. ఆయన ఆనారోగ్యం తో, రక్తపోటుతో ఉండి రాత్రంతా నిద్రలేకుండా రాజ్యాంగం ఆయన భుజాల మీద వేసికొని దారిని పూర్తి చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల 11 నెలలు 18 రోజులు పట్టింది - భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం మంచి వాళ్ళ చేతుల్లో ఉంటే మంచి ఫలితాలు ఇస్తుందని, చెడ వాళ్ళ చేతుల్లో ఉంటే చెడ్డ ఫలితాలను ఇస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలన్నిదే అంబేద్కర్ ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి గోవిందు, కొత్తపల్లి శ్రీరాములు, న్యాయవాది బడుగు సత్తిబాబు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్కా చంటిబాబు, నానాజీ, కప్పల బాస్కరావ్, కొల్లపు వీరన్న, మొగలపు రాజు, గుర్రం కళ్యాణ్, కొండేపూడి చిన్న, నెల్లి అన్నవరం, కొల్లపు ఆమోసు, జక్కుల నాని, నాంబత్తుల సత్తిపండు, నేరిమెల్లి ప్రవీణ్, నూకపేయ్యి శేఖర్, ఏద్దు కార్తీక్, రాయుడు విజయ్, కోల్లపు డాన్, తాళ్ళ శ్యామ్ పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

**స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో మాజీ కార్పొరేటర్ నందూరి రమణ వ్యవస్థాపకులుగా ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారు జామున రెండు గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక పంచామృత అభిషేకం ఆలయ ధర్మకర్త నందూరి సుబ్బారావు, సత్య దేవి దంపతుల చేతుల మీదుగా జరిగింది. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు, ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్ మార్, మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు, జక్కంపూడి రాజా, వైసిపి పార్లమెంట్ ఇన్చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, గుడూరి రాధిక, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, ఇన్నీసుపేట బ్యాంక్ చైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు, జనసేన సిటీ అధ్యక్షుడు వై.శ్రీను, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, పోలు విజయలక్ష్మి, కొల్లేపల్లి శేషయ్య, వాకచర్ల కృష్ణ, యిన్నమూరి దీపు, డపా అనిల్, తేజోమూర్తుల నరసింహమూర్తి, భాషా లిమ్రా, మళ్ల వెంకట్రాజు, ఉప్పులూరి జానకిరామయ్య, దూడల త్రినాధ్, రాజు, చవ్వాకుల సుబ్రహ్మణ్యం తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ధర్మకర్త నందూరి సుబ్బారావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. భక్తులకు ఆలయం వద్ద తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# సింగవరం గ్రామంలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం మండలంలోని సింగవరం గ్రామం అంబేద్కర్ నగర్‌లో బుధవారం భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. గ్రామ సర్పంచ్ సంఘన చినపోసియ్య, సెక్రటరీ ప్రకాశ్, గ్రామ పెద్దలు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సర్పంచ్ పోసియ్య మాట్లాడుతూ నేను ఈ గ్రామానికి సర్పంచ్ అయ్యి, ఈ రోజున ఈ స్థాయిలో ఉండడానికి భారత రాజ్యాంగం మరియు దానిని రచించిన అంబేద్కర్ మాత్రమే కారణమన్నారు. ఆయన నాకు దైవంతోసమానమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎస్సీలకు మాత్రమే మేలు చేశారనడం చాలా తప్పు అని భారత రాజ్యాంగం ద్వారా భారతదేశంలోని ప్రతి ఒక్కరికి మేలు జరిగిందని అన్నారు సెక్రటరీ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అంబేద్కర్ ఆశించారని కావున అందరూ మంచిగా చదువుకుని ఆయన ఆశయాన్నినెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్రే అనిల్, రాంబాబు, పులిదిండి లక్ష్మణ్, పులిదిండి వీరనాగేశ్వరవు, బర్ల రాజు, మర్రే రాజేష్, మర్రే వీరేంద్ర, బందిల దుర్గా ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు, గ్రామ యూత్ పాల్గొన్నారు.

# రాజ్యాంగం సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షం..

**భారత రాజ్యాంగం.. సంక్షేమ రాజ్యాంగం.. - అంబేద్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రజాస్వామ్య రక్షణ, ప్రజల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగాన్ని రూపొందించారని దాని స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అంబేద్కర్ సేవా కేంద్రం వ్యవస్థాపకుడు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక లాలాచెరువు అంబేద్కర్ విగ్రహం నుంచి గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బుధవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పూర్వపు ఆర్డీఓ ఎం.జితేంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుబ్బల రాంబాబు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగాల్సిన అవశ్యకత ఉందన్నారు. భారత రాజ్యాంగం సంక్షేమ రాజ్యాంగమని, దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు కాపాడేందుకు రాజ్యాంగ నిర్మాతలు అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యతిరేకంగా పాలన సాగించినా, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న సమయంలో మేధావులు, తటస్తులు ప్రజల తరపున పోరాటం చేయడానికి వారిలో చైతన్యం నింపడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం సుభిక్షంగా అంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్న విషయాన్ని పాలకులు కూడా గ్రహించాలని కోరారు. జితేంద్ర మాట్లాడుతూ రెండు సంవత్సరాల 11 నెలల పాటు రాజ్యాంగాన్ని తయారు చేయడానికి నియమించిన డ్రాఫ్టింగ్ కమిటీ అన్ని ఆర్టికల్స్ను నివేదికలు రూపొందించారని, దాన్ని 1949 నవంబర్ 26వ తేదీన అప్పగించగా 1950 జనవరి 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. దీనికి ముందు వారితో పాటు మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, ఖండవల్లి లక్ష్మి తదితరులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పు సత్తిబాబు, పెదమల్లు రమేష, ఎ.రవికుమార్, జి.సుధాకర్, మెంటే ప్రసాద్, పి. దయామణి, దీపు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 28,29 తేదీల్లో 24వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**పీడీఎస్యూ రాష్ట్ర మహాసభలు పోస్టర్స్ ఆవిష్కరణ**




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : విద్యార్థి హక్కుల సాధనకు, శాస్త్రీయ విద్యా వ్యవస్థ పరిరక్షణకు, సమాన విద్య కోసం ప్రతి విద్యార్థికి కల్పించాలి. రాజమండ్రి జిల్లా కేంద్రంలో జరగనున్న పి.డి.ఎస్.యు రాష్ట్ర 24వ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యా రంగం దిశ తిరగకుండా మరింత దుర్వస్థితికి చేరుకుందని అన్నారు. విద్యా సంస్థల పేరుతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలు పేద, మధ్యతరగతి విద్యార్థులపై భారం మోపుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. "పేదల రక్తాన్ని డొనేషన్ల రూపంలో పీలుస్తున్నారు" అంటూ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు చదువులు మధ్యలో ఆపవలసి వస్తోందని తెలిపారు. పీజీ మరియు వృత్తి విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించలేక సర్టిఫికెట్లు కూడా పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యను హక్కుగా, వ్యాపారం కాకుండా అందరికీ ఉచితంగా అందించే విధానం కోసం పి.డి.ఎస్.యు పోరాటం కొనసాగిస్తోందని, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ నిర్మాణం, ఉద్యోగ హామీల కోసం సంస్థ నిరంతర ఉద్యమం సాగిస్తోందని తెలిపారు. ఈ మహాసభలకు విద్యార్థి లోకం, మేధావులు, ప్రొఫెసర్స్, టీచర్స్, డాక్టర్స్, అడ్వకేట్స్, ఉద్యోగ సంఘాలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.భాను ప్రసాద్ పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు, రాజమండ్రి కార్యదర్శి దినేష్ , ధనరాజు పిడిఎస్యూ ఒంగోలు అధ్యక్షులు వి బెమశంకర్ అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి, ఐఎఫ్టీ జిలా నాయకులు రాజారెడ్డి, కుమారి, ప్రవల్లిక, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం, 27 నవంబర్ 2025
www.viswamvoice.com





# మండలంలో అంబరాన్నంటిన కూటమి నాయకుల సంబరాలు

**మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో విలీనంపై హర్షం - ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం**

**నేడు రాయవరంలో మండల కూటమి నాయకుల కృతజ్ఞతా సంబరాలు**



రాయవరంలో గ్రామ కూటమి నాయకుల సంబరాలు



వి.సావరం గ్రామంలో వేడుకలు నిర్వహిస్తున్న కార్యకర్తలు



మాచవరం గ్రామంలో కూటమి నేతల సంబరాలు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భాగమైన మండపేట నియోజకవర్గాన్ని నియోజకవర్గ ప్రజల అభ్యర్థనల మేరకు సానుకూలంగా స్పందించి, రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కు పలు గ్రామాలకు చెందిన కూటమి నాయకులు బుధవారం కృతజ్ఞతలు తెలుపుతూ, సంబరాలు జరుపుకున్నారు.

**రాయవరంలో కూటమి నాయకుల కృతజ్ఞతలు**

మండపేట నియోజకవర్గం, మండల కేంద్రమైన రాయవరంలో స్థానిక కూటమి నాయకులు అంతా కలిసి మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి గోదావరి లో విలినం చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బుధవారం కార్యక్రమం నిర్వహించామని, గురువారం ఉదయం 10:00 గంటలకు మండల కూటమి నాయకులతో కలిసి రాయవరం గ్రామంలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కృతజ్ఞతా కార్యక్రమానికి మండలంలోని కూటమి నాయకులు అంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖా అధ్యక్షులు కోటా రమణ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ వల్లూరి శ్రీనివాస్, మండల వాణిజ్య విభాగం వైస్ ప్రెసిడెంట్ మల్లిపూడి సత్యనారాయణ( చిన్న),ఐ టీడీపీ నాయకులు దొంతంశెట్టి బాల కేదారీశ్వరుడు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు చల్లా సత్యన్నారాయణ, జనసేన నాయకులు దేవిశెట్టి చిన్ని, దేవిశెట్టి కరుణ్, బేరా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వి.సావరంలో ఆనందోత్సాహాల సంబరాలు**

మండపేట నియోజకవర్గం ను కోనసీమ జిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లాలో విలీనంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాయవరం మండలం, వి.సావరం గ్రామంలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచి పెడుతూ, బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మాచవరంలో పండుగ వాతావరణం**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఉన్న మండపేట నియోజకవర్గం లోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాలను రాజమండ్రి కేంద్రం గా గల తూర్పుగోదావరి జిల్లాలో చేర్చేందుకు ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త కార్యాచరణ సమితి ద్వారా విశేష కృషి చేసిన శాసన సభ్యులు జోగేశ్వరావు, ఎ.పి.ఎస్.ఐ.డి.సి చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ కు మాచవరం గ్రామ కూటమి నాయకులు అంతా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేప్ కేసులో దోషికి 10 సంవత్సరాలు జైలు శిక్ష




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలూరు రేంజ్ ఐజి జివి జి.అశోక్ కుమార్ వారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ స్వీయ పర్యవేక్షణలో మహిళలు చిన్నారులపై వేధింపుల కేసులు త్వరితగతిన సత్ఫలితాలు సాధిస్తున్న కోనసీమ జిల్లా పోలీసు యంత్రాంగం. మహిళలు చిన్నారులపై వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు- హెచ్చరించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్. మానసిక వికలాంగురాలు పై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించిన 8 వ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు. 26 మే 2024 తేదిన కొత్తపేట మండలం, చిరుతపూడి గ్రామంలో కదలివారిపాలెం కు, చెందిన ఒక 25 సంవత్సరాలు మానసిక వికలాంగురాలు రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో అదే గ్రామంలో ఉన్న కట్టా బ్రహ్మేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆహార పదార్థాలు తీసుకొని త్తిరిగి ఇంటికి వస్తుండగా, జనసంచారం లేని ప్రదేశంలో నడుచుకుంటూ వస్తున్న సమయంలో కట్టాపాటియ్య తండ్రి : సత్యనారాయణ, వయస్సు 55 సం"లు, కులము శెట్టిబలిజ మోడేకూరు గ్రామం కదలి వారి పాలెం అను ఆసామి బాధితురాలు ను దారిలో అడ్డగించి ఎత్తుకొని పోయి బలవంతంగా కొబ్బరి తోటలోనికి లాక్కొని, పోయిచంపుతానని బెదిరించి, బలవంతంగా శారీరకంగా అనుభవించినట్లు, బాధితురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబాజీపేట పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కే.చిరంజీవి కేసు నమోదు చేయగా అప్పటి సి.ఐ డి.ప్రశాంత్ కుమార్ దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.అనంతరం ప్రస్తుత పి.గన్నవరం సర్కిల్ సీఐ రుద్రరాజు భీమరాజు సమగ్ర దర్యాప్తు చేపట్టి కోర్టు నందు చార్జిషీట్ను దాఖలు చేయడం జరిగింది. ఇటీవల జరిగిన ట్రైల్ నందు 8 వ అదనపు జిల్లా కోర్ట్ పి.పి డి.రాధాకృష్ణ రాజు ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదన వినిపించగా 8 వ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు మానసిక వికలాంగురాలు పై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి పరిహారాన్ని నిర్ణయించి చెల్లించవలసిందిగా రాజమహేంద్రవరం జిల్లా న్యాయ సేవల అథారిటీకి సిఫార్సు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కేసు దర్యాప్తులో అప్పటి దర్యాప్తు అధికారులును, ప్రస్తుత కొత్తపేట ఎస్డిపిఓ ఎస్.మురళీ మోహన్ ని పి.గన్నవరం సర్కిల్ సీఐ రుద్రరాజు భీమరాజు ని, అంబాజీపేట ఎస్ఐ కే.చిరంజీవి ని, సిబ్బందిని రాహుల్ మీనా ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ స్టేషన్ అంబాజీపేట పి.ఎస్., డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,కేసు నమోదు చేసిన అధికారి కే.చిరంజీవి, ( అంబాజీపేట ఎస్.హెచ్.ఓ)దర్యాప్తు చేసిన అధికారులు: డి.ప్రశాంత్ కుమార్ (అప్పటి పి.గన్నవరం సర్కిల్ సీఐ.) రుద్రరాజు భీమరాజు (ప్రస్తుత పి.గన్నవరం సర్కిల్ సీఐ.) పి.పి. (ఫోక్సోకోర్ట్) రాధాకృష్ణ రాజు ఫోక్సో కోర్ట్ జడ్జ్ వై.బెన్నయ్య నాయుడు.

**కోటిన్నర రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డు రిపేర్ పనులను**

## ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నుండి చల్లపల్లి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు రిపేరు పనులను బుధవారం సవరప్పాలెం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఎస్.యానం బీచ్‌లో జనవరిలో జరిగే సంక్రాంతి సంబరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సుమారు కోటిన్నర రూపాయలతో రోడ్డు మరమ్మతులు చేయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం రూరల్ టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, నడింపల్లి ఉదయబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు, సత్తి శ్రీను, సత్తి అనిల్, సత్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా అంబెద్కర్‌కి నివాళులర్పించిన డిఈఓ షేక్ సలీం భాషా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నవంబర్ 26న 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ షేక్ సలీం భాషా, త్రిరత్న బుద్ధవిహార్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొంకాపల్లి సోషల్ వెల్ఫేర్ 2 బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రాజ్యాంగం విశిష్టత విద్యార్థులకు తెలియచేసారు. ప్రపంచంలో అతి గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రవేశికను పటించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ బి హనుమంత్ రావు, కె.ఘన సత్యనారాయణ, ఎమ్ఏకె భీమారావు, బమిడి పాటి రామకృష్ణ, ఎమ్ సీతా మహాలక్ష్మి, బి.చిరంజీవి, హాస్టల్ వర్డెన్ పి.భగవాన్, ఉపాధ్యాయులు ఎమ్ చంద్రమోహన్. పిఈటి ప్రసాద్ తదితరులు పాల్గున్నారు

## పరంజ్యోతి జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని మిరియం డిగ్రీ, పరంజ్యోతి జూనియర్ కళాశాలలో యన్.యస్.యస్. యూనిట్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ యన్.తమ్మేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.రాజ్యాంగంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కె.కన్యాకుమారి, కె.శ్రీహరిరావు, కె.వి.యస్.నాయుడు, జె.నాగేశ్వరరావు, అధ్యాపకులు సి.హెచ్.విజయ దుర్గాలక్ష్మీ, సకిలే వెంకటేశ్వరరావు, కె.రమణమ్మ, కె.సునీత, పి.హిమజ, యస్.రామక్ష్మీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**పవన్ కళ్యాణ్‌కు వాడపల్లి స్వామి వారి చిత్రపటంతో**

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శివకోడు హెలిప్యాడ్‌కు చేరుకోగా, కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆయనను ప్రత్యేకంగా పలకరించారు. ఈ సందర్భంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో పాటు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ఆహ్వానించామని, త్వరలో వస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు. అదేవిధంగా మంగళగిరి జనసేన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి రావులపాలెం వాడపల్లి ఎటుగట్టు రహదారికి అడగగానే 6 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్లె పండుగ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని శివకోడు గ్రామంలో "పల్లె పండుగ 2.0 " ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ఎంపీ హరీష్ మాధుర్ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారి అమ్మవార్ల సన్నిధిలో అక్షరభ్యాసం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మందపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రంలో శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానం శ్రీ స్వామివారి అమ్మవార్ల సన్నిధిలో అక్షరభ్యాసం నామకరణం. జరిపించుకుంటున్న భక్తులు.

**కొత్తపేట డీఎస్పీ మురళి మోహన్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు**

## హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం సీఆర్‌సీలో జరిగిన కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు.

## కాలేజీ డెవలప్మెంట్ కమిటీ

**మా విద్యార్థులకు మేము సపోర్టుగా ఎప్పుడు ఉంటాం..**



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం మెల్లపాలెం గ్రామానికి చెందిన ఒక పేద విద్యార్థి రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నటువంటి ములగలేటి సూర్యచంద్ర శేఖర్ తండ్రి వెంకన్న విద్యార్థి ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కాలేజీ డెవలప్మెంట్ కమిటీ.పి. కనికి రెడ్డి ప్రిన్సిపాల్. ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి. ఆధ్వర్యంలో. కళాశాల కమిటీ అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది విద్యార్థి విద్యార్థులు అందరూ కలిపి రూ.17,000,రూపాయలు ధన రూపంలో. మొలక లేటి సూర్యచంద్ర శేఖర్ ఆ విద్యార్థికి సహాయము చేయడం జరిగినది. ఈ విషయంలో ఆ కుటుంబము మీకెంతో రుణపడి ఉంటాము. మీ సహాయము ఏనాడు మేము మర్చిపోలేనిది. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, వారి యొక్క కన్నీటి బాధను ఓదార్చరం జరిగినది.వారు చేయూతను స్థానికులు పలువురు అభినందించారు.

**సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న**

## బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి ప్రత్యేక పూజలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సుబ్రహ్మణ్య షష్టి మహా పర్వదినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి ఆధ్యాత్మిక చింతనతో వాడపాలెంలో వెలసిన స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయానికి అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజలు పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు రెడ్డి అనంత కుమారి కి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీ బి.వి. సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## వాడ వాడలా ఘనంగా షష్ఠి తీర్థాలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు - స్వామికి పూలు, పడగలు సమర్పించిన వేలాది భక్తులు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం అంతటా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వేకువ జామున నుంచే భక్తులు ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని పూలు,పడగలు సమర్పించారు. అన్ని ఆలయాలు భక్తజన సమూహాలతో నిండిపోయి కిటకిటలాడాయి కొత్తపేట మండలంలోని వాడపాలెం గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జామున నుంచే ప్రధాన అర్చకులు దెందులూరు శ్రీను, మద్దిరాల సాయి సుబ్రహ్మణ్యం సందీప్, పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో నిలబడ్డారు. అలాగే కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ సమీపంలో గల పురాణ ప్రాధాన్యం కలిగిన హరి హర దేవాలయం ప్రాంగణంలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద కూడా భక్తుల రద్దీ అపారం. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలన్నింటిలో షష్ఠి తీర్థాలు ఘనంగా నిర్వహించడంతో భక్తి జేజేలతో ప్రాంతమంతా మార్మోగింది.

## వాడపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** సుబ్రహ్మణ్య షష్టి మహా పర్వదినం సందర్భంగా వాడపాలెంలోని స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారి దర్శనానంతరం ఎమ్మెల్యే బండారుకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీఘగోలాపు భీమేశ్వరావు, బండారు బుల్లితాత,కంఠంశెట్టి శ్రీనివాస్,బండారు భాస్కరరావు, పప్పుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం చేసుకున్న మెట్ల రమణ బాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజరాజేశ్వరి సమేత కృష్ణేశ్వర స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని ప్రసాదం స్వీకరించన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, అమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, టీడీపీ నాయకులు నల్లా చిట్టిబాబు, మాచిరాజు వెంకటరమణ మరియు దేవస్థానం చైర్మన్ పేరూరి విజయలక్ష్మి, ధర్మకర్తలు గంటి ప్రసాద్, వాసంశెట్టి శ్రీనివాస్, దునబోయిన వెంకటరమణ, ఈ.ఓ.లు. కె.శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికిన మెట్ల రమణబాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని శివకోడు గ్రామంలో 'పల్లె పండుగ 2.0' ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు బొకే అందచేసి స్వాగతం పలికినారు.

## శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానం శ్రావణా నక్షత్ర మాసకళ్యాణం



**కొత్తపేట/ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్యేక అలంకరణలో శ్రీ స్వామి వారు. ఈ రోజు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారి దేవస్థానంనందు శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. తదుపరి మాస కళ్యాణం డిసెంబర్ 23వ తేదీన జరుగును. కావున భక్తులు వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానాం,ఆరోగ్యం, వ్యాపారం మొదలగు కోరికల కొరకు శ్రీ స్వామి వారి మాస కళ్యాణంలో పాల్గొనవలెను. కావున భక్తులు 99113 34733 నంబరునకు సంప్రదించి ఆన్లైన్ ద్వారా రుసుము రూ.750/- లు చెల్లించి పూజనందు పాల్గొనవచ్చును. ప్రసాదం పోస్టు ద్వారా పంపబడును అని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.



# 27న కత్తిపూడిలో 'గొర్లి నాగేశ్వరరావు" ప్రాయోజిత సంగీత విభావరి...!

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కొత్త కొత్తూరు వీధిలో గురువారం 27 రాత్రి 8 గంటలకు సంగీత విభావరిని నిర్వహించ నున్నారు. ఈ వీధిలో పంతం వారి మెట్టన పంచాయతీ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో స్వయంభువుగా ఆవిర్భవించిన శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కళా వేదిక ప్రాంగణంలో ఈ సంగీత విభావరిని నిర్వహిస్తారు. స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా డిసెంబర్ 4 వరకూ నిర్వహిస్తున్న వివిధ కళా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు ప్రాయోజిత కార్యక్రమంగా ఈ సంగీత విభావరిని నిర్వహించ నున్నారు. సతీష్ ఆర్కెస్ట్రా అనేది రాజమహేంద్రవరం టి.నగర్ ప్రాంతంలోని ఆర్కెస్ట్రా బ్యాండ్ బృందం స్వంత వాయిద్యాలు, పరికరాలతో వినసొంపైన సంగీత, గాత్ర మాధుర్యాలను అందిస్తుంది. దీంతో సతీష్ ఆర్కెస్ట్రా పట్ల సంగీత ప్రియులైన శ్రోతలకు మంచి ఆసక్తి ఉంది. శ్రోతల పాటల అభ్యర్థనలను అంగీకరించి సంగీత ప్రదర్శనలను అందించడం రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా సంగీత విభావరి ప్రత్యేకత. దీంతో కత్తిపూడిలో గొర్లి నాగేశ్వరరావు ప్రాయోజిత రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా చూసి తీరాల్సిందే అనే ఆసక్తి నవయువ తరంలో బాగా నెలకొంది. కాగా ఈ సంగీత విభావరికి కాకినాడ ఎంపీ. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీ మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ సంస్థ బోర్డు డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) తదితరులు ముఖ్య అతిథులు, అతిథులుగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి గాన, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సంగీత విభావరి ప్రయోజితకర్త, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

### సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కాకినాడ ఫీల్డ్ ఆఫీస్, రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా - సంయుక్తంగా నేడు 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది మేధావులు, ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతల గురించి విద్యార్థులకు అనేక విషయాలు తెలియజేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.సుబ్రహ్మణ్యం ముఖ్యోపన్యాసం చేశారు. ఎంత గొప్ప రాజ్యాంగం అయిన దాని విజయం అమలు చేసే వారిపై ఆధారపడి ఉంటుందన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను ఉటంకించారు. విద్యార్థులకు న్యాయవాద వృత్తి, పౌరులకు రాజ్యాంగం అందించిన విలువైన హక్కులపై మాట్లాడారు. నేటి న్యాయవిద్యా విద్యార్థులు రానున్న రోజుల్లో కేవలం న్యాయవాదులు మాత్రమే కాదని, రాజ్యాంగ ధర్మకర్తలు అని గుర్తుచేశారు. సమాజంలో ఎంతో మంది, ఎన్నో రకాలుగా అన్యాయానికి గురవుతుంటారని, వారికి అండగా ఉండేందుకే రాజ్యాంగం అనేక అవకాశాల్ని కల్పించిందన్నారు. భూమిని కోల్పోతున్న రైతుల కోసం ఆర్టికల్ 300ఎ భయం కారణంగా నిశ్శబ్దంగా ఉన్న పౌరుల కోసం ఆర్టికల్ 19(1)(ఎ), విద్యకు నోచుకోని బాలల కోసం ఆర్టికల్ 21ఎ రక్షణగా ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. న్యాయవాదులుగా గెలిచిన కేసుల సంఖ్యను బట్టి కాదని, ఎలాంటి సమస్యలపై పోరాడారనే దాన్ని బట్టి చరిత్ర గుర్తిస్తుందంటూ కర్తవ్య బోధ చేశారు. యువతలో రాజ్యాంగ అవగాహనను పెంపొందించడం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికతను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ దేశవ్యాప్తంగా చేసిన ప్రయత్నాలను కాకినాడలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీరామమూర్తి కందాల, ఐఐఎస్ ప్రస్తావించారు. రాజ్యాంగ విద్య పాఠ్య పుస్తకాలకు మించి ప్రతి న్యాయ విద్యార్థి కి జీవన విధానంగా మారాలని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా డైరెక్టర్ బలరాం అన్నారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో పౌరుల ప్రాథమిక హక్కులు, ముఖ్యంగా ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుల కు సంబంధించిన జబల్పూర్ కేసును రాజ్యాంగ నిపుణుడు డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ ప్రస్తావించారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో మిగతా నలుగురితో విభేదించి మరీ.. అత్యవసర పరిస్థితులు పౌరుల హక్కుల్ని లాక్కోలేవు అని ధైర్యంగా తీర్పు రాసిన జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా నుంచి తాను ప్రేరణ పొందినట్లు తెలిపారు. ప్రజాదరణ పొందినా, లేకున్నా రాజ్యాం గానికి అన్ని విధాలా మద్ధతుగా నిలవడమే నిజమైన గొప్పతనమని లా విద్యార్థులకు సూచించారు. వృత్తిపరమైన, వ్యక్తిగత ప్రవర్తన రెండింటిలోనూ రాజ్యాంగాన్ని రోజువారీ మార్గదర్శకంగా పరిగణించాలని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ జయప్రసాద్ పిలుపునిచ్చారు. సంవిధాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు రాజ్యాంగంపై క్విజ్, లఘు సమాధాన రచన పోటీలను నిర్వహించారు. విజేతలకు, పోటీల్లో పాల్గొన్న వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. రాజ్యాంగ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారిని ప్రశంసిస్తూ కాకినాడలోని ఫీల్డ్ ఆఫీస్ తరపున శ్రీరామమూర్తి కందాల సన్మానించారు. ఈ సందర్భంగా, కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడమే కాదని, న్యాయాన్ని అర్థం చేసుకోవడానికి, కోర్టులలో నిర్భయంగా వాదించడానికి, కోర్టు వెలుపల కూడా రాజ్యాంగ విలువలను పాటించడానికి కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నమూనా శాసనసభ నిర్వహించిన ఆదర్శ విద్యార్థిని



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ రోజు 26 నవంబర్ 2025 భారత రాజ్యాంగ దినోత్సవం (భారత్ సంవిధాన్ దివస్)ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నమూనా శాసన సభను" (మాక్ అసెంబ్లీ - షాడో అసెంబ్లీ) ని బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఒక్కొక్క నియోజకవర్గం నుంచి ఒకరిని చొప్పున మాదిరి ఎమ్మెల్యేగా ఎంపిక చేసింది. ఈ క్రమంలో కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం నుంచి మాదిరి ఎమ్మెల్యేగా గానూ, మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ నుంచి పదో తరగతి విద్యార్థిని సైపిరెడ్డి స్వాతి ఇటు మాదిరి ఎమ్మెల్యేగానూ, అటు మాదిరి శాసన సభాపతిగా కూడా ఎంపికైంది. అంతే కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ నమూనా శాసన సభలో ఈమె శాసనసభ స్పీకర్ పాత్రను పోషించారు. శాసన సభాపతి స్థానంలో ఆసీనురాలై శాసన సభను విజయవంతంగా నిర్వహించింది. ఈమెకు శాసనసభ నిర్వహణా తీరుతెన్నులు, విధి విధానాలు, మెళకువలు, జాగ్రత్తలను విద్యార్థిని సైపిరెడ్డి స్వాతి స్వీయ ఏపీ మోడల్ స్కూల్ శంఖవరం ప్రిన్సిపాల్ ఏ.వీర్రాజు, డి.వి.వి.అశోక్ కుమార్ గైడ్ టీచర్లుగా వ్యవహరించారు. నమూనా శాసనసభ నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్వాతిని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఆర్జెడి. నాగమణి, డిసిఈబి.సెక్రటరీ వెంకట్రావు, కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, శంఖవరం మండలం విద్యాశాఖ అధికారులు ఎస్వీ. రమణ, టి.గోవింద్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.వీర్రాజు, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, ఏపీ.మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ జి.లక్ష్మి, జ్యోతి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# ఘనంగా వాడవాడల భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి దిశా నిర్దేశం మన భారత రాజ్యాంగం....**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో ఉన్న ప్రతి గ్రామ గ్రామానఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఘన పూలమాలలు పుష్పాలతో నివాళులర్పించి ఈ సందర్భంగా కరప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవింద్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజలకు ఆ మహనీయుడు, ఈ దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన ఈ రాజ్యాంగం వలన భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు వారి హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రా తత్వం మాట్లాడే హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగిందని అదేవిధంగా ఈ యొక్క రాజ్యాంగాన్ని రాయడానికి ఎందరో నాయకులు చర్చించుకుని ఈ రాజ్యాంగానికి అంబేద్కర్ తప్ప మిగతా ఎవరూ అయినంత జ్ఞాన సంపద గల కోవిదుడు లేరని రాజ్యాంగ ముసాయిదా కమిటీ ద్వారా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలుపరిచి నవంబర్ 26 1949న ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని తెలియజేశారు ఆ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 17 రోజులలో పూర్తిచేసి భారత ప్రజలకు అంకితం చేశారని మెండు గోవిందు కొనియాడారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు సెక్రెటరీలు గౌరవ అధ్యక్షులు మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమానికి

# ఎన్‌డిఎ ప్రభుత్వం కృషి

**ములగపూడిలో రైతన్నా మీకోసం కార్యక్రమం**
**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ సానా సతీష్**
**రైతుల మూకుమ్మడి ట్రాక్టర్ ర్యాలీ**






**రౌతులపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతన్నా మీకోసం ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం రౌతులపూడి మండలం ములగపూడిలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి లబ్ధిదార్లతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం లక్ష్యాలు, ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ, విత్తనాలు, ఎరువులు సమయానికి కొనుగోలు చేసుకునేలా చేయడంతో పాటు, ఆర్థిక భారం తగ్గేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ), రాష్ట్ర ఖాదీ బోర్డు, విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి, తుని ప్రాంతీయ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గవిరెడ్డి గురునాథ్, మండల పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి), కత్తిపూడి మహారాణి బుచ్చిసీతాయమ్మ ధర్మ సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, కూటమి నాయకులు బొద్దిరెడ్డి గోపి, పసగడుగుల రమణ, లెక్కల రాము తదితరులు పాల్గొన్నారు.

### ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో

# 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-2, రాజకీయ శాస్త్రం & ప్రజా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.హరి బాబు ముందుండి మార్గనిర్దేశనం చేశారు. ముందుగా కార్యక్రమానికి క్యాంపస్‌లోని రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలు, విద్యార్థుల మరియు పౌరుల బాధ్యతలపై విశ్లేషణాత్మక ప్రసంగం అందించారు. మధ్యాహ్నం రాజకీయ శాస్త్ర విభాగం హెచ్ డా. జోసెఫ్ స్టెఫెన్ రాజ్యాంగ నిర్మాణ చరిత్ర, రూపకల్పన ప్రక్రియ, రాజ్యాంగం అందిస్తున్న హక్కులు-బాధ్యతలపై విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా. గోపి, ఎం. పోచయ్య, మనోజ్ దేవ, డాక్టర్ ఎల్.మధు కుమార్, డాక్టర్ డి.అజయ్ రతన్, మొహమ్మద్ నదీం, మాణిక్యేశ్వర రెడ్డి, డాక్టర్ ఉమా రాజిత, డాక్టర్ హరిక, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.రామగోపాల్‌తో పాటు ఇతర బోధనా-బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విద్యార్థులు తయారు చేసిన రాజ్యాంగ పుస్తక నమూనా అందరినీ ఆకట్టుకుంది.

### శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో

# ఘనంగా షష్టి మహోత్సవాలు

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలయ ధర్మకర్త పలుకూరి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నంగిల కృష్ణంరాజు మరియు పలుకూరి సత్యనారాయణలు మాట్లాడుతూ సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో సుమారు 130 సంవత్సరాలు చరిత్ర గల శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా షష్టి మహోత్సవాన్ని నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలి రావడం జరిగింది. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా షష్టి మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అలాగే ఈరోజు సుమారు 20వేల మందికి అన్న సంతర్పణను ఆలయ ధర్మకర్త ఆలయ పలుకూరి శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తుల సహకారం ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుకూరి సుమంత్, పలుకూరి రోహిత్, ఎలుగుబంటి వెంకన్న బాబు, ఎలుగుబంటి వీర ప్రబులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక సహాయం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ కరప మండలం కరప గ్రామంలో దీర్ఘకాలిక రోగాలు అకాల మరణాలతో ఇబ్బంది పడుతున్న పేద ప్రజల దీనస్థితిని చూసిన కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఈ విషయాన్ని రిటైర్డ్ చీఫ్ లేబర్ ఆఫీసర్ వి శ్రీనివాసరావుకు తెలియపరచగా ఆయన వెంటనే స్పందించి కరప ఆర్కే నగర్ కు చెందిన మోటూరి అప్పారావు ఇటీవల అకాల మరణంచెందగా అతని భార్యకు10,000రూపాయలు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిన విజయ్ కుమార్ కి 5000 రూపాయలు, పాము కాటుకి గురైన పద్మ దావీదు రాజుకి ఐదువేల రూపాయలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడు నీలయ్య తోటకు చెందిన పోలిశెట్టి రాంబాబుకు 5000 రూపాయలు, రక్తహీనతతో బాధపడుతున్న పెదపట్ల దివ్య సుబ్బలక్ష్మికి 5000 రూపాయలు, మెరకవీధి కి చెందిన లేవని స్థితిలో ఉన్న పేపకాయల ఆదినారాయణ కు 5000 రూపాయలు నక్క వారి పేటకు చెందిన ఉలం దేవి ప్రసాద్ పెరాలసిస్ తో బాధపడుతున్నాడు అతనికి 5000 వేల రూపాయలు అందజేశారు. వెంటనే స్పందించి సహాయం చేసిన వి శ్రీనివాస్ కి మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దేవు వెంకటేశ్వరరావు, వేపకాయల తణుకుల రాజు,కోన వెంకటలక్ష్మి,, బయలపాటి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భారతీయుల హక్కులను కాపాడే గ్రంథం రాజ్యాంగం



**జనసేన నాయకులు డాక్టర్ బొండా సూర్యారావు**

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ జనసేన నాయకులు,ప్రజా నేత డాక్టర్ బొండా సూర్యారావు విశ్వం వాయిస్ మీడియాతో మాట్లాడుతూ భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య శక్తికి, దేశ ఐక్యతకు కవచమని, భారతదేశంలోని ప్రతి పౌరుని హక్కులను కాపాడే గ్రంథం అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజలకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1950 నవంబర్ 26న ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని.. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా శంఖవరం సుబ్బారాయుడి షష్టి మహోత్సవం

**మూర్తిలను దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల ముద్దుబిడ్డ. భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలుచుకునే సుబ్బారాయుడి షష్టి మహోత్సవాలు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శంఖవరంలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ, విశ్వనాథ శర్మ సంయుక్త సారధ్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష అభిషేకాలు, పూజలను నిర్వహించారు. రాత్రి భక్తుల సమక్షంలో స్వామి, అమ్మవార్ల దివ్య కళ్యాణం వైభవంగా జరిగింది. బొండా ఫణీంద్ర, రమ్య దంపతుల పెండ్లి పెద్దలుగా వ్యవహరించి విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి కన్యాదానం, మాంగల్య ధారణ, గౌరీ పూజ నిర్వహించి, వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణలో బాణాసంచా కాల్చారు. బాణాసంచా కాల్పులు భక్తులను ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఆలయ ఆవరణలోని నాగుల పుట్టలో భక్తులు పాలు పోసి, గుడ్లను వేసి పూజలతో ఆరాధించారు. మధ్యాహ్నం సమయంలో స్వామి అమ్మ వార్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్ తదితర ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. సామూహిక అన్న సమారాధనలో సుమారు 5,000 మంది భక్తులు పాల్గొనగా ఎమ్మెల్యే సత్యప్రభ, పర్వత సురేష్ అన్న ప్రసాదాలను వడ్డించారు. స్వామి, అమ్మవార్ల కల్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

గురువారం, 27 నవంబర్ 2025
www.viswamvoice.com





రాజ్యాంగంతో సమానతను చేరువ చేసిన

# ఘనత బి.ఆర్ అంబేద్కర్

**రూరల్ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ నవంబర్ 26న దేశ ప్రజలు అందరూ ఇంత ఉన్నంతగా జీవిస్తున్నారంటే అది కేవలం ఆ మహోన్నత వ్యక్తి పుణ్యమని, ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా సమానతను చేరువ చేసిన ఘనత ఒక్క అంబేద్కర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి విప్పర్తి ఫణి కుమార్, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాప రాజా, వైయస్సార్సీపి తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగ కార్యదర్శి అప్ప పరిమళ కుమార్ (నాని), తోడేటీ రాహుల్, కోల్లి వెంకటరత్నం, (నాని), జాల మోషే, మేడిశెట్టి కిరణ్ (టింకు), వాసంశెట్టి నాగ సూర్య శ్రీనివాస్, షటర్ భాష,పట్టా ఉత్తేజ్, తాటిపూడి విజయరాజు, కోల్లి నాని, మెరుగొల్ల చిన్నబాబు, చెల్లుబోయి నరేష్, బడిగంటి మధుకుమార్ పాల్గొనడం జరిగింది.

వైభవంగా శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# 67వ షష్టి మహోత్సవ వేడుకలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైభవంగా శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 67వ షష్టి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం, కోరుకొండ రోడ్ లోని శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి నూతన కమిటీ ఎన్నిక రావడంతో కమిటీ చైర్మన్ వై.వి.డి ప్రసాద్ ఆధ్వర్యం లో స్వామివారికి కల్యాణ మహోత్సవం, అయ్యప్ప పడిపూజ, భక్తులకు ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వై వి డి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 67వ షష్టి మహోత్సవాలు ఏర్పాట్లు నూతన కమిటీ ఆధ్వర్యంలో జరిగే అని అన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు, మంచినీటి సౌకర్యం, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. ఈ షష్టి మహోత్సవాలకు దేవదాయ శాఖ, పోలీస్ శాఖ,వాలంటీర్లు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పెద్దలు ఇసుకపల్లి సుబ్రమణ్యం, ఇసుకపల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు వారాధి నాగబాబు, లచ్చిరెడ్డి తాతారావు, పసుపురెడ్డి గోవిందరాజు, జోగా ధన దుర్గా ప్రసాద్, నెమల వరలక్ష్మీ,పుట్టా సుభద్ర, దార్ల గంగ రత్నం,భాగవతి శిరిష తదితరులు పాల్గొన్నారు.

బర్మా కాలనీలో

# ఘనంగా శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి పూజలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక బర్మా కాలనీలో కొలువై ఉన్న శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కుత్తుల నాగేశ్వరరావు సెక్రటరీ చేకోండ మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బర్మా కాలనీలో 1979 లో శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరిగిందని అన్నారు. అనంతరం 2001లో ఆలయ పునః నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈనెల 25వ తేదీన శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం, షష్టి అభిషేకాలు నిర్వహించామని వివరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పందిళ్లు, క్యూలైన్లు, మంచినీటి సౌకర్యంతో పాటు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నపిల్లలకు, వికలాంగులకు ఉచిత ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశామని అన్నారు. అలాగే షష్టి పూజలు సందర్భంగా సుమారు 7 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఆలయాన్ని రాజకీయ ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తదితరు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్తుల నాగేశ్వరరావు, కార్యదర్శి చే కొండ మురళీకృష్ణ, ట్రెజరర్ నరసింహారావు, బత్తిన సత్యనారాయణ, సత్తి శీలన్ తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ పురందేశ్వరి

**సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి బుధవారం ఉదయం రాజమండ్రి రూరల్ వేమగిరిలోని హార్టికల్చర్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. చేస్తున్న పరిశోధనలను అక్కడి సిబ్బంది ఎమ్.పి. గార్కి వివరించారు. ప్రతీ నర్సరీ రైతు ఈ పరిశోధనా కేంద్రం ద్వారా ఉపయోగం పొందాలన్నారు. విధిగా ప్రతీ నర్సరీ రైతు తమ పేరును హార్టీకల్చర్ ఏడి ఆఫీసులో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం రాజమండ్రి ఆల్కాట్ తోట లోని కాయర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడి సమస్యలపై ఆరాతీసారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తనకు పూర్తి వివరాలు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధా కృష్ణ,రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, స్టేట్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, కడియం మండల ప్రెసిడెంట్ బోలుసు సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు షేక్ సాజిద్, ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి అభివృద్ధి మండలి సభ్యుడు ఒంటెద్దు స్వామి, డాక్టర్ కొండలరావు, నాగులపల్లి వీరబాబు, వేమగిరి మాజీ సర్పంచ్ గుత్తుల హరిచంద్ర ప్రసాద్, బి.వి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కంబాల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**స్వామివారికి 25 లక్షలతో వేలాభరణం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్టి మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం షష్టి సందర్భంగా పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. షష్టి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ కాంతులతో కళ్ళు మిరిమెట్లు కొలిపె విధంగా సుందరీకరణంగా అలంకరించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఎంతో మహిమాన్వితుడని, ఇక్కడ స్వామి సర్ప రూపంలో నడయాడుతూ పలువురికి దర్శనమిస్తున్నాడన్నారు. స్వామివారికి 25 లక్షల రూపాయల వ్యయంతో వేలాభరణాన్ని చేయించి, సంక్రాంతికి అందచేస్తానన్నారు. కులాలు మతాలు వేరైనా మన అందరూ హిందువులం అని, ఒకరినొకరు గౌరవించుకుంటూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. కొందరు మతాల పేరుతో మనుషులను విడగొడుతుంటే, తాను మాత్రం హిందూ మతం పేరుతో అందరిని కలుపుకుంటూ పోతానన్నారు. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఉత్తర మండల పరిధిలోని పోలీసులు తన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కంబాలకు వేద ఆశీర్వచనాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. కంబాల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ, మంచినీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, ఆలయ కమిటీసభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ద్వారానే భారత రాజ్యాంగం అమలు

**- భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తే అంబేద్కర్ వాదులు అడ్డుకుంటాం..**
**- రాజమండ్రి బీఎస్పీ అర్బన్ ఆఫీసులో భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం వేడుకలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగం అమలు కావాలంటే బీఎస్పీ ద్వారానే సాధ్యమని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్ కుమార్, బీఎస్పీ రాజమండ్రి నగర ఇన్చార్జ్ ఇసుకపట్ల రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా రాజమండ్రి కోర్లంపేటలోని బీఎస్పీ అర్బన్ కార్యాలయంలో భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అని తెలిపారు. భారత రాజ్యాంగం వ్రాసేందుకు ఒక కమిటీ వేశారని వివరించారు. కమిటీ లో సభ్యులు రాజ్యాంగం చేయించేందుకు అంబెద్కర్ కు సహకరించలేదని అన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని రచించి దేశంలోని అన్ని జాతులకు,కులాలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగం అమలు కావాలంటే బీఎస్పీ ద్వారానే సాధ్యమన్నారు. బీఎస్పీ నగర ఇన్చార్జి ఇసుకపట్ల రాంబాబు మాట్లాడుతూ దేశంలో నిమ్మన జాతులకు సమాన హక్కులు అమలు జరుగుతున్నాయంటే అది రాజ్యాంగం ద్వారానే జరుగుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల, 11 నెల, 18 రోజుల్లో రచించి భారతదేశంలో రాజ్యాంగం అమలు చేయడానికి పార్లమెంటులో ఆమోదంతో అమలు లోకి తీసుకువచ్చారని అన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా అమలు చేస్తున్న పార్టీ బీఎస్పీ పార్టీ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే అంబేద్కర్ వాదులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కన్వీనర్ నక్క వెంకటరత్నం రాజు, రాజానగరం నియోజవర్గం బీఎస్పీ అధ్యక్షులు కొల్లాటి అబ్బులు, బిఎస్పి సీతానగరం అధ్యక్షులు సాకిరి ధర్మరాజు, బీఎస్పి నాయకులు కన్నెం సూరిబాబు,కోటి వీర్రాజు, బీఎస్పీ 35వ డివిజన్ ఇన్చార్జి పటాన్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కొంతమూరు షణ్ముఖ పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

**సాంప్రదాయ దుస్తులతో స్వయంగా స్వామివారికి అభిషేకాలు - గడిచిన 12ఏళ్లుగా కార్యక్రమాలు చేస్తున్నాం**
**స్వామి వారి అనుగ్రహంతో భక్తుల కోరికలు నెరవేరుతాయి - స్కంద స్వామి**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు శ్రీ షణ్ముఖ పీఠంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం షష్ఠి సందర్భంగా పెద్దఎత్తున భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు స్కంద స్వామి మాట్లాడుతూ షష్ఠి రోజున సుబ్బారాయుడు దర్శనం కావడమే కష్టంగా ఉంటుందని అయితే ఇక్కడ మాత్రం భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. గడిచిన 12ఏళ్లుగా ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. స్వామి వారి అనుగ్రహంతో భక్తుల కోరికలు నెరవేరుతున్నాయని, దాంతో ప్రతియేటా భక్తుల సంఖ్య పెరుగుతోందని, స్వామి సేవలో భక్తులు తరిస్తున్నారని స్కంద స్వామి తెలిపారు. భక్తుల సేవలో తాను తరిస్తూ, హిందూ ధర్మం కోసం పాటుపడుతున్నామని, వాడవాడలా హిందూ ధర్మం ప్రతిష్ట చేయాలనీ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ పీఠంలో ఏవిధమైన టికెట్స్, రుసుములు లేకుండా 12ఏళ్లుగా స్వామి వారి అనుగ్రహంతో కార్యక్రమాలు చేస్తున్నామని స్కందస్వామి తెలిపారు. కంటిపూడి సర్వారాయుడు, చినబాబు, గ్రామస్తులు అందరూ తమవంతు సహకారం అందిస్తున్నారని, అందుకే చిన్నగుడి ఇప్పుడు ఇంతటి ప్రాశస్త్యం పొంది అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. స్వామి వారి సేవకు దాసోహమై, ఆయన సేవలో తరిస్తామని స్కందస్వామి చెప్పారు. భక్తులందరికీ అనుగ్రహ ఆశీస్సులు అందజేస్తున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులు, పెద్దలు సత్య శ్రీనివాస్, వీరారెడ్డి, జగదీష్, మోహన్, కామేష్, ప్రకాష్, నెమలి ప్రసాద్, పితాని ప్రసాద్, శారద, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లెపు దంపతులు సుబ్రహ్మణ్యస్వామికి

# వెండి కిరీటం బహుకరణ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి పుల్లెపు దంపతులు వెండి కిరీటాన్ని బహుకరించినట్లు ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. బుధవారం కోరుకొండలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్టి మహోత్సవ సందర్భంగా కీర్తిశేషులు పుల్లెపు రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు పుల్లెపు గంగరాజు సూర్యకుమారి దంపతులు స్వామివారికి 350 గ్రాముల వెండి కిరీటాన్ని ఆలయ కమిటీసభ్యులు అందజేశారు. అనంతరం పుల్లెపు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులు పుల్లెపు దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు, ఆలయ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త లేబర్ కోడ్ వద్దు - పాత లేబర్ కోడ్ ముద్దు

**బిఎం అప్పారావు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ విధానానికి స్వస్తి పలకాలని, కొత్త లేబర్ కోడ్ వద్దు- పాత లేబర్ కోడ్ ముద్దు అని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, కోరుకొండ డిసిసిబి మేనేజర్ గాజింగం అప్పారావు అన్నారు. బుధవారం మధ్యాహ్నం విరామ సమయంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు సిబ్బందితో కలిసి కొత్త కోడ్ విధానానికి వ్యతిరేకంగా బ్యాంకు ఎదుట శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కొత్త విధానం వల్ల జీతభత్యాలు, పని వేళలు వంటి ఎన్నో సమస్యలు ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారనున్నాయన్నారు. రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు బ్యాంకు సిబ్బంది అంతా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై పునః ఆలోచన చేసి, పాత కోడ్ విధానాన్ని కొనసాగిస్తూ ఉద్యోగుల ఇబ్బందులను అవగతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది వుల్లి ప్రసాద్, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంబాల ఆధ్వర్యంలో

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కోరుకొండలో ఘనంగా నిర్వహించారు. గురువారం కోరుకొండ బస్టాండ్‌లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమవుతుందన్నారు. యువతకు ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, పలువురి ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి విధేయులై ఉండాలి

**రాజమండ్రి బార్ అసోసియేషన్ హాలులో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం రాజమండ్రి బార్ అసోసియేషన్ హాలులో అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ పెళ్లూరి రమేష్,వైస్ ప్రెసిడెంట్ అల్లంపల్లి రామకృష్ణ, ట్రెజరర్ కర్ర హనుమంతరావు ముఖ్య అతిథిలుగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనరల్ సెక్రెటరీ పెళ్లూరి రమేష్ రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ప్రతి వ్యవస్థ రాజ్యాంగంతో ముడిపడి ఉందని అందరూ రాజ్యాంగానికి విధేయులై ఉండాలి అన్నారు. వైస్ ప్రెసిడెంట్ అల్లంపల్లి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో మన రాజ్యాంగానికి ఉన్న విశిష్టత మరే రాజ్యాంగానికి లేదన్నారు. న్యాయవాదులు గోసాల రాజేష్ కుమార్, గుమ్మడి పరమాత్మ, టీ చక్రధర్, మ ఎంవివి సత్యనారాయణ, దుండి ప్రభాకర్, వై వి ఎస్ శ్యామల, కేటీవిఆర్ స్వర్ణలత, గూడూరి రాధిక, మారిన దుర్గాప్రసాద్, రూప రాజేశ్వరి, సోమశేఖర్, మోకా రామకృష్ణ, ధర్నాలకోట వెంకటేశ్వర రావు,బీర అరుణ్ కుమార్, సిరిపురం నాగేశ్వరరావు, గేదెల వెంకటేశ్వరరావు, కోమర్తి బాబ్జి, శ్రీనివాస్, బేతాళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA



# ఆ రిమార్క్ తో అవకాశాలు కష్టమేనా?

ఈ మధ్య కాలంలో శ్రీలీల ఫేమస్ అయినంతగా మరో తెలుగు నటి వెలుగులోకి రాలేదు. అంజలి తర్వాత ఆమెను మించిన ఫాలోయింగ్ దక్కించుకున్న నటిగా పేరులోకి వచ్చింది. మహేష్, రవితేజ , బాలయ్య, నితిన్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో భాగమవ్వడంతో అమ్మడి కెరీర్ కి తిరుగుండదనుకున్నారు. వాటితో పాటు ఐటం భామగాను సంచలనమవ్వడంతో? కొన్నాళ్ల పాటు వెనక్కి తిరిగి చూడకుండా కెరీర్ సాగుతుందనుకున్నారంతా. ఆ రకంగా అవకాశాలు కూడా అందుకుంది. కానీ తిరస్కరణలో అమ్మడిని ఇరకాటంలో పడేసినట్లు కనిపిస్తోంది.

**సెకెండ్ ఛాన్స్ అంత సులభం కాదు:**

అఖిల్ ఈరోగా నటిస్తోన్న లెనిన్ చిత్రంలో వచ్చిన అవకాశం వదులకున్న సంగతి తెలిసిందే. హిందీ సినిమాతో డేట్లు క్లాష్ అవ్వడంతో తెలుగు సినిమా ఛాన్స్ వదులుకుంది. అలాగే మరో స్టార్ హీరోకి జోడీగా కూడా ఛాన్స్ వచ్చింది. ఆ అవకాశాన్ని కూడా అమ్మడు చేతులారా వదులకుంది. మరి ఈ రకమైన పరిస్థితులతో టాలీవుడ్ లో ఛాన్సులు కష్టమేనా అంటే? సన్నివేశం అలాగే కనిపిస్తోంది. వచ్చిన అవకాశాలు వద్దనుకుని వెళ్లిన నటీమణులకు టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్ ఇవ్వదు. పూజాహెగ్డే, రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ కి అలాగే దూరమయ్యారు. శ్రీలీలకు ఆ పరిస్థితి తప్పదా? కెరీర్ పీక్స్ లో ఉండగానే ఇద్దరు తెలుగు అవకాశాలు బాలీవుడ్ కి వెళ్లారు. అటుపై మళ్లీ తెలుగులో నటించాలని ఉందని ప్రయత్నాలు చేస్తున్నా? ఎవరూ ఛాన్స్ లివ్వడం లేదు. శ్రీలీలకు కూడా ఆ పరిస్థితి తప్పదనే విమర్శ వ్యకమవుతుంది. ప్రస్తుతం శ్రీలీల చేతిలో ఉన్న ఒకే ఒక్క చిత్రం ఉస్తాబ్ భగత్ సింగ్. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. శ్రీలీల నటిగా బిజీగా ఉన్న సమయంలో కమిట్ అయిన ప్రాజెక్ట్ ఇది. కానీ ఇకపై కొత్త వకాశాలు అంత సులభం కాదు. గత రిజెక్షన్లను దృష్టిలో పెట్టుకుని ఇకపై మేకర్స్ అప్రోచ్ అవకాశం ఉంటుంది. రిజెక్షన్లు ఓ రిమార్క్ లా: ఎంతటి ప్రతిభావంతురాలికైనా? రిజెక్షన్లు అన్నవి ఓ రిమార్క్ లా పడతాయి. సాయి పల్లవి విషయంలో కూడా ఇదే సందేహం వ్యక్తమవుతోందిప్పుడు. బాలీవుడ్‌లో రామాయణం కమిట్ అయిన తర్వాత వచ్చిన కొన్ని ఆఫర్లను వదిలేసింది. అలాగే ఆమెని కథ తో మెప్పించడం కూడా ఏ దర్శకుడికైనా కత్తిమీద సాములాంటిందే అన్న వాదన ఉంది. వెరసీ ఇవన్నీ సాయి పల్లవిని టాలీవుడ్ కి దూరం చేసేలా కనిపిస్తున్నవే. ఇలా మరి ఏడాది పాటు తెలుగు సినిమాలు చేయకుండా ఉంటే స్వీటీలా చప్పుడు లేకుండా ఉండాల్సిందే.



# 'పెద్ది' తో పోటీ పడాలంటే ఇది సరి పోదు నాని బ్రో..!

కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చినది ప్యారడైజ్ సినిమా ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుతున్నామని ఆ మధ్య మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది. నాని హీరోగా బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు చూసుకుంటూ వస్తున్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం, హిట్ 3 ఇలా వరుస విజయాలతో దూకుడు మీదున్న నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో 'దసరా' సినిమా వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖ్యంగా చిరంజీవి వంటి పెద్ద స్టార్ హీరో శ్రీకాంత్ ఓదెలను పిలిచి మరీ ఆఫర్ ఇచ్చాడు, ఇద్దరి కాంబో సెట్ అయ్యింది అంటూ అధికారికంగా ప్రకటన వచ్చింది. ఆ సినిమా ప్రకటనతో ది ప్యారడైజ్ సినిమా క్రేజ్ మరింతగా పెరిగింది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చినది ప్యారడైజ్ సినిమా ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుతున్నామని ఆ మధ్య మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది.

**నాని హీరోగా ది ప్యారడైజ్ సినిమా...**

ది ప్యారడైజ్ సినిమాను 2026 మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లుగా మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది. సమ్మర్ ఆరంభంలోనే ఈ సినిమాను తీసుకు రావడం ద్వారా ప్రయోజనం పొందాలని నాని అండ్ టీం భావిస్తున్నారట. అయితే రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమా సైతం 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అంటే ఒక్క రోజు గ్యాప్‌లోనే పెద్ది సినిమాతో పాటు ది ప్యారడైజ్ సినిమా రాబోతుంది. ఇప్పటి వరకు విడుదల తేదీ విషయంలో మార్పు లేదు అన్నట్లుగానే చిత్ర యూనిట్ సభ్యులు చెబుతూ వస్తున్నారు. అదే తేదీకి వస్తే చాలా పెద్ద సినిమాతో పోటీ పడాల్సి ఉంటుంది. అంతటి పోటీలో నిలబడాలి అంటే కచ్చితంగా సినిమాను అంతకు మించి అన్నట్లుగా ప్రమోట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్.. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాలో నాని హీరోగా నటిస్తూ ఉండగా, సోనాలి కులకర్ణి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ సినిమాలో టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే యూనిట్ సభ్యుల నుంచి అధికారిక ప్రకటన వచ్చింది. ఈ సినిమా కోసం మోహన్ బాబు కాస్త ఎక్కువగానే చార్జ్ చేశాడు అంటూ ఆ మధ్య ప్రచారం జరిగింది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్ విషయమై నాని ఫ్యాన్స్‌లో టెన్షన్ మొదలైంది. ఇప్పటి వరకు సినిమా గురించి ఎలాంటి హడావుడి లేదు. ఈ సినిమాకి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నాడు. కనుక కచ్చితంగా మంచి పాటలు ఉంటాయి. సినిమాకు బజ్ క్రియేట్ చేయాలంటే కేవలం పాటలతోనే సాధ్యం అవుతుంది అనేది చాలా మంది అభిప్రాయం. కనుక మొదటి సాంగ్ రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు. రామ్ చరణ్ పెద్ది సినిమాకు పోటీగా... పోటీగా ఉన్న పెద్ది నుంచి ఇటీవలే వచ్చిన చికిరి సాంగ్ ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాంతో పోటీగా రాబోతున్న సినిమా పెద్ది చాలా ముందు ఉంది. నాని ది ప్యారడైజ్ సినిమా మాత్రం ఇప్పటి వరకు ప్రమోషన్ మొదలు పెట్టలేదు. మరో వైపు చిత్ర యూనిట్ సభ్యుల్లో అంతా సవ్యంగా లేదని, ఎక్కడో అసంతృప్తి, గొడవ వంటివి ఉన్నాయనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే యూనిట్ సభ్యులు మాత్రం ఆ పుకార్లను కొట్టి పారేస్తున్నారు. ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. సినిమాను అదే తేదీకి విడుదల చేయాలంటే ఈ నెల చివరి నుంచి అయినా ప్రమోషన్ మొదలు పెట్టాలి. వచ్చే నెల నుంచి ది ప్యారడైజ్ గురించి మీడియాలో ప్రచారం జరిగితేనే సినిమాకు మంచి బిజినెస్ జరుగుతుంది. ఇప్పటికే ఉన్న బజ్ ను పెంచే విధంగా ప్రమోషన్ జరగాల్సిన అవసరం ఉందని నాని ఫ్యాన్స్ అంటున్నారు. మరి అందుకు శ్రీకాంత్ ఓదెల చేసేది ఏంటో చూడాలి. పెద్దితో పోటీ పడాలంటే ఈ సైలెన్స్ కరెక్ట్ కాదని నాని కి ఫ్యాన్స్ సున్నితంగా హెచ్చరికలు చేస్తున్నారు. నాని ఇకపై అయినా స్పీడ్ పెంచుతాడేమో చూడాలి.

క్రీడా వాయిస్

# గంభీర్ రిజైన్..?

## కోచింగ్ భవితవ్యం బీసీసీఐ చేతిలో..

ఆస్ట్రేలియా టూర్ లో తొలి టెస్టు గెలిచి.. 3,4,5 టెస్టుల్లో ఓడింది. అప్పుడంటే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు రాణించలేదని నిందించారు. ఏడాది కాలంలోనే రెండు వైట్ వాష్ లు.. అదీ స్వదేశంలో.. పైగా చరిత్రలో ఒక్కసారీ సిరీస్ కోల్పోని జట్టు చేతిలో.. మళ్లీ ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత సొంత గడ్డపై టెస్టు సిరీస్ స్వీప్ పరాభవం..! ఇదీ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్ గా వచ్చాక టీమ్ ఇండియా టెస్టు ప్రదర్శన. నిరుడు జూలైలో గంభీర్ కోచ్ కావడం.. ఆ వెంటనే జరిగిన శ్రీలంకతో వన్డే సిరీస్ లో టీమ్ ఇండియా ఓడిపోయింది. 27 ఏళ్ల తర్వాత లంక చేతిలో సిరీస్ పరాజయం ఎదురైంది. బంగ్లాదేశ్ పై టెస్టు సిరీస్ గెలిచినా అది బలహీన జట్టు.. తర్వాత నుంచే అసలు కథ మొదలైంది. న్యూజిలాండ్ చేతిలో కనీవినీ ఎరుగని రీతిలో 0-3తో టెస్టు సిరీస్ చేజార్చుకుంది. ఆపే ఆస్ట్రేలియా టూర్ లో 1-3తో ఓటమి.. మొన్నటి ఇంగ్లండ్ పర్యటనలో 2-2తో డ్రా.. అసలు పోటీనే కాని వెస్టిండీస్ పై 2-0తో విజయం సాధించినా.. ఇప్పుడు దక్షిణాఫ్రికా మీద 0-2తో ఓటమి..! దీంతోనే గంభీర్ మీద తీవ్ర స్థాయి విమర్శలు రాసాగాయి. మరీ ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో మొదటి టెస్టులో అతడు చేసిన ప్రయోగాలు బెడిసికొట్టాయి. సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ వంటి స్పెషలిస్ట్ బ్యాటర్లను కాదని.. నలుగురు స్పిన్నర్లతో బరిలో దిగి.. వాషింగ్టన్ సుందర్ ను వన్ డౌన్ లో పంపడం అందరినీ విస్తుపోయేలా చేసింది. అదే టెస్టులో కెప్టెన్ శుబ్ మన్ గిల్ మెడ పట్టేయడం మరింత కష్టాలు తెచ్చింది. చివరకు 15 ఏళ్ల తర్వాత దక్షిణాఫ్రికా భారత్ లో టెస్టు నెగ్గే అవకాశం ఇచ్చింది.



**ఇన్ని పరాభవాలా?**

ఆస్ట్రేలియా టూర్ లో తొలి టెస్టు గెలిచి.. 3,4,5 టెస్టుల్లో ఓడింది. అప్పుడంటే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు రాణించలేదని నిందించారు. వారిని బలవంతంగా రిటైరయ్యేలా చేశారు కూడా. దీనివెనుక గంభీర్ పాత్ర ఉందని ఇప్పటికీ అంటుంటారు. సరే, వారు లేకుండా ఇంగ్లండ్ వెళ్లి మెరుగైన ఫలితం సాధించించిది. కానీ, స్వదేశంలో మాత్రం చేతులెత్తేస్తోంది. రోహిత్, కోహ్లి, పుజార, రహానే స్థాయిలో స్పిన్ ను ఎదుర్కొనే బ్యాట్స్ మెన్ లేకపోవడమే దీనికి కారణం. దేశవాళీల్లో రాణిస్తున్న సర్ఫరాజ్ ఖాన్ ను తీసుకోకపోవడం జట్టులో ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం గంభీర్ పై విమర్శలను పెంచుతున్నాయి.

**ఇంకేం చేస్తాడు..?**

టీమ్ ఇండియా గత ఏడాదిలో స్వదేశంలో 5 టెస్టులు ఓడింది. ఒకప్పుడైతే ఇవన్నీ గెలిచేవే. ఇప్పుడు గంభీర్ కోచింగ్ లో పరిస్థితి తారుమారైంది. దీంతోనే అతడు దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు అనంతరం కీలక వ్యాఖ్యలు చేశాడు. తన పదవి విషయమై బీసీసీఐనే నిర్ణయం తీసుకుంటుందని తెలిపాడు. ఏది ఏమైనా దేశమే ముఖ్యం అని , వ్యక్తులు కాదని స్పష్టం చేశాడు. మరోవైపు చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ విజయాలను గుర్తు చేశాడు. అంటే.. గంభీర్ టెస్టు కోచింగ్ ను వదులుకునే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. దాదాపు ఇంకో రెండేళ్లు పదవీ కాలం ఉండగా.. గంభీర్ ను తప్పిస్తారా? అన్నది చర్చనీయం. అంతేగాక.. భారత క్రికెట్ లో టెస్టులకు, పరిమిత ఓవర్లకు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు కానీ.. కోచింగ్ లో మాత్రం అలా లేదు. దీంతోనే గంభీర్ తో రిజైన్ చేయిస్తారు తప్పితే అతడిని ఏదో ఒక ఫార్మాట్ కు కోచ్ గా ఉంచడం జరగదు. లేదంటే మరొక ఏడాది అవకాశం ఇస్తారు. బహుశా ఇప్పట్లో టెస్టు సిరీస్ లు కూడా లేనందున గంభీర్ ను తప్పించినా పెద్దగా ప్రయోజనం ఉండదు. చూద్దాం.. ఏం జరుగుతుందో?

### 408 పరుగులు.. చరిత్రలో టీమ్ ఇండియాకు

# అతిపెద్ద పరాజయం



ఈ సిరీస్ కు ముందు 15 ఏళ్ల తర్వాత భారత్ లో టెస్టు మ్యాచ్ గెలిచిన చరిత్ర ఉన్న దక్షిణాఫ్రికా నేడు సగర్వంగా సిరీస్ నే అందుకుంది. అత్యంత దారుణమైన ఆట.. కనీసం క్రీజులో నిలిచే టెక్నిక్ లేదు.. స్పెషలిస్ట్ బ్యాట్స్ మన్లలో ఒక్కరు కూడా సెంచరీ చేయలేదు.. అనవసరంగా ప్రయోగాలు.. ఎవరు ఏ స్థానంలో బ్యాటింగ్ కు దిగుతారో తెలియదు.. అవకాశం దక్కిన కుర్రాళ్లు కూడా అత్యుత్సాహానికి పోయి వికెట్ ఇచ్చేయడం.. మొత్తానికి దక్షిణాఫ్రికా చేతిలో టీమ్ ఇండియా ఘోరంగా ఓడింది. 25 ఏళ్ల తర్వాత సఫారీ జట్టు భారత గడ్డపై టెస్టు సిరీస్ నెగ్గింది. 2000 సంవత్సరంలో 0-2తో సిరీస్ గెలిచిన దక్షిణాఫ్రికా మళ్లీ ఇప్పుడు అంతే తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్ కు ముందు 15 ఏళ్ల తర్వాత భారత్ లో టెస్టు మ్యాచ్ గెలిచిన చరిత్ర ఉన్న దక్షిణాఫ్రికా నేడు సగర్వంగా సిరీస్ నే అందుకుంది. అది కూడా భారత్ చరిత్రలో ఎరుగని అతి భారీ తేడాతో మట్టికరిపించింది. గువాహటిలో జరిగిన రెండో టెస్టులో టీమ్ ఇండియా ఏకంగా 408 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. టెస్టు చరిత్రలో 2004లో ఆస్ట్రేలియా చేతిలో మన జట్టు 342 పరుగుల తేడాతో నాగపూర్ లో ఓడింది. ఆ చెత్త రికార్డును చెరిపేస్తూ ఇప్పుడు మరింత చెత్త రికార్డును ఖాతాలో వేసుకుంది.

**ఇదేం ఆట..? కనీసం డ్రా చేయలేరా?**

మితిమీరిన ప్రయోగాలతో కోల్ కతా లో జరిగిన తొలి టెస్టులోనే టీమ్ ఇండియా సిరీస్ పరాజయానికి పునాదులు పడ్డాయి. స్పెషలిస్ట్ బ్యాటర్ (సాయి సుదర్శన్)ను పక్కనపెట్టి ఏకంగా నలుగురు స్పిన్నర్లతో బరిలో దిగిన భారత జట్టు.. బౌలింగ్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను వన్ డౌన్ లో బ్యాటింగ్ కు దింపింది. అతడు ఫర్వాలేదనే ప్రదర్శన చేసినా.. మిగతావారు విఫలమయ్యారు. ఇక కెప్టెన్ శుబ్ మన్ గిల్ గాయంతో బ్యాటింగ్ కు దిగకపోవడం, రెండో టెస్టుకు అందుబాటులో లేకపోవడం మరింత దెబ్బకొట్టింది. చివరకు సిరీస్ ను 0-2తో కోల్పోయే స్థితికి తెచ్చింది.

**అత్యంత భారీ లక్ష్యం.. ఆట దారుణం**

గువాహటి టెస్టులో 549 పరుగుల అతి భారీ లక్ష్యం ఛేదించాల్సిన పరిస్థితుల్లో టీమ్ ఇండియా నాలుగో రోజు మంగళవారమే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. బుధవారం ఉదయం కాసేపు పోరాడినా.. నైట్ వాచ్ మన్ కుల్దీప్ యాదవ్ (38 బంతుల్లో 5 పరుగులు)ను దక్షిణాఫ్రికా స్పిన్నర్ హార్మర్ బౌల్డ్ చేసి వికెట్ల వేట మొదలుపెట్టాడు. ఇక ఆ తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ (2), కెప్టెన్ పంత్ (13) వెంటవెంటనే ఔట్ కావడంతో భారత ఇన్నింగ్స్ గాడితప్పింది. ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా (87 బంతుల్లో 54), సుందర్ (44 బంతుల్లో 16) కాసేపు పోరాడారు.

-దక్షిణాఫ్రికా స్పిన్నర్లలో 17 వికెట్లు తీసిన హార్మర్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది. తొలి ఇన్నింగ్స్ లో 93 పరుగులు చేయడంతో పాటు 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్ లో ఒక వికెట్ తీసిన ఆల్ రౌండర్ యాన్సెన్ కు మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు లభించింది.

-ఈ సిరీస్ ఓటమి ఫలితం టీమ్ ఇండియా ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) అవకాశాలపైనా పడనుంది. ఆడిన (పాక్ తో రెండు) నాలుగు టెస్టుల్లో మూడు గెలిచిన దక్షిణాఫ్రికా రెండో స్థానానికి చేరింది. ఆస్ట్రేలియా 4కు 4 గెలిచి టాప్ లో ఉంది. టీమ్ ఇండియా... శ్రీలంక (3), పాకిస్థాన్ (4) తర్వాత ఐదో స్థానంలో ఉంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com